ప్రజాశక్తి

శనివారం 8 నవంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు





సోషలిజం వైపు యువత చూపు



సదస్సులో మాట్లాడుతున్న బివి రాఘవులు

- డాలర్‌పై నమ్మకం పోయింది
- యువాన్‌పై ప్రజల్లో ఆశలు
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు
- సోవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రపంచంలో చాలా దేశాల్లో పెట్టుబడిదారి వ్యవస్థ కూలిపోతుందని ఈ దశలో యువత, విద్యార్థులు సోషలిజం వైపు దృష్టి సారిస్తున్నారని సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. సోవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా 'పెట్టుబడిదారి విధానం, భవిష్యత్తు' అంశంపై స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి అధ్యక్షత వహించగా బి.వి.రాఘవులు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాల్లో సోషలిజాన్ని నాశనం చేసేందుకు అమెరికా తరచూ కుట్రలు చేస్తోందన్నారు. సోషలిజం వస్తే పెట్టుబడి దారి విధానం ఉండదని కార్మికులు, కర్షకులు, పేదలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. సోషలిజం వస్తే రైతులు, కార్మికులు, పేదలకు ▶ 2లో

సోషలిజం ద్వారానే సమానత్వం : బాబూరావు



ప్రపంచంలో చాలా దేశాల్లో సోషలిజం ద్వారానే సమానత్వం వుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు అన్నారు. పెట్టుబడిదారి విధానం విఫలమై చాలా దేశాల్లో శ్రమ జీవులు కోరుకున్న సోషలిజం అభివృద్ధి చెందిందన్నారు. స్వాతంత్ర్య పోరాటం దేశ ప్రజల్లో ఎంత స్ఫూర్తిని కలిగించిందో అదే రీతిలో ప్రజలో సోషలిజం ద్వారానే మేలు కలుగుతుందనే అభిప్రాయాలు పెరుగుతున్నాయని చెప్పారు. అధికారంలోకి వస్తే ▶ 2లో

ట్రంప్ సుంకాల వల్ల తీరని నష్టం : లక్ష్మణరావు



అమెరికా విధించిన సుంకాల వల్ల రాష్ట్రంలో టెక్స్‌టైల్, రొయ్యల పరిశ్రమలు బాగా దెబ్బతింటున్నాయని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు అన్నారు. సుంకాల ప్రభావం వస్త్ర పరిశ్రమను దెబ్బతీసిందన్నారు. ఇందులో భాగంగానే విశాఖపట్నం జిల్లాలో బ్రాండెక్స్ కంపెనీ సంక్షోభంలో పడిందన్నారు. ఈ కంపెనీలో 25 వేల మహిళలు పనిచేస్తారని తెలిపారు. రొయ్యల పరిశ్రమా సుంకాల వల్ల సంక్షోభంలో చిక్కుకున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ▶ 2లో



ఎన్‌జి రంగా జయంతి సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు తదితరులు


రైతుల కోసం ఎన్‌జి రంగా నిరంతరం కృషి

125వ జయంతి సభలో సిఎం చంద్రబాబు - సావనీర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : రైతుల కోసం నిరంతరం శ్రమించిన ఆచార్య ఎన్జీరంగా చిరస్మరణీయమని సిఎం చంద్రబాబు అన్నారు. లాం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో జయంతి సావనీర్‌ను ఆవిష్కరించిన సిఎం మాట్లాడుతూ ఎన్జీ రంగా ఆక్స్‌ఫర్డ్‌లో చదువుకుని ఆర్థికశాస్త్ర అధ్యాపకుడు అయ్యారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఆయన మహాత్మా గాంధీ పిలుపు మేరకు సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఎన్జీరంగా పోరాడారని, క్విట్ ఇండియా ఉద్యమంలో జైలుజీవితం గడిపారని గుర్తు చేశారు. ఎప్పుడూ రైతుల మేలు కోసమే మాట్లాడిన ఆయన రైతులకు శిక్షణిచ్చేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారని, రైతుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని చెప్పారు. ఎన్జీ రంగా జీవితం నేటితరాలకు ఆదర్శమన్నారు. ఎన్జీ రంగా మంచి రచయిత, శాస్త్రవేత్త, తత్వవేత్తని, ఇంగ్లీష్‌లో 65, తెలుగులో 15 పుస్తకాలు రాశారని అన్నారు. 50 ఏళ్లపాటు ఎంపీగా ఉన్నారని, ఎక్కణ్నుంచి పోటీ చేసినా, ఏ పార్టీ నుంచి పోటీ చేసినా గెలిచారని గుర్తుచేశారు. గ్రామీణప్రాంత పరిస్థితులను ఎన్జీ రంగా అధ్యయనం చేశారని, దేశం కోసం పిల్లలు కూడా వద్దనుకున్న మహానీయులు ఎన్జీ రంగా దంపతులు ఆదర్శప్రాయులని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాతో ఆచార్య ఎన్.జి.రంగాకు అవినాభావ సంబంధం ఉందన్నారు. సర్దార్ గౌతు లచ్చన్నకు అత్యంత ఆప్తులన్నారు. శ్రీకాకుళం జిల్లా నుండి ఎన్నికల్లో సైతం పోటీ చేశారని చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయం సవాలుగా మారిందని, దానిని పక్కా ప్రణాళికలతో ముందుకు తీసుకువెళుతూ రైతుల కళ్లల్లో ఆనందం చూడాలని సిఎం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆచార్య ఎన్.జి.రంగా స్ఫూర్తి ప్రదాతన్నారు. ఈ సందర్భంగా రైతు కుంచాల రామకృష్ణను, ప్రముఖ శాస్త్రవేత్త కొర్ర శ్రీనివాసరావును సిఎం సత్కరించారు. ఎమ్మెల్యేలు బి.రామాంజనేయులు, టి.శ్రావణ్ కుమార్, నసీర్ అహ్మద్, జి.మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ విసి శారదా, అసోసియేట్ డీన్ డాక్టర్ దుర్గారావు, సంచాలకులు డాక్టర్ పి.వి.సత్యనారాయణ, ఎన్.జి.రంగా కుటుంబ సభ్యులు ఆర్.ఫణిరాజు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలులో షరతులొద్దు

- తుపాను దృష్ట్యా నిబంధనలు సడలించాలి
- పంట నంతా మద్దతు ధరకే కొనాలి
- పల్నాడు జిల్లా వ్యవసాయాధికారికి రైతుసంఘం వినతి



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తుపాను వల్ల పత్తి దిగుబడుల్లో నాణ్యత తగ్గుతుందని, తేమ అధికంగా ఉండే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో నిబంధనలను పక్కన పెట్టి పంటనంత మద్దతు ధరకు కొనాలని ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు కోరారు. ఈ మేరకు పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావుకు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. జిల్లాలో 2 లక్షల ఎకరాలకు పైగా సాగు చేసిన పంట చేతికి వచ్చే సమయంలో మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిందని చెప్పారు. సాగుదార్లంతా సన్న, చిన్నకారు రైతులని, పెట్టుబడును కోసం రూ.లక్షల్లో అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు చేశారని తెలిపారు. పంట ఇంకా చేతికి రాలేదని, బహిరంగ మార్కెట్లో కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరున్న నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో సిసిఐ కేంద్రాలు తెరిచి పత్తి మొత్తం మద్దతు ధరల పథకం చాప్టర్-2 ప్రకారం, కేంద్ర వ్యవసాయ శాఖ అనుమతితో ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ నిబంధనలు సవరించి ▶ 2లో

అప్పు ఇప్పించలేదని హత్య

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రమైన దుగ్గిరాలలో శుక్రవారం రాత్రి జరిగిన హత్య గ్రామంలో తీవ్ర సంచలనమైంది. స్థానిక రజకపేటకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు నీలాపు వీరయ్యను (42) చింతలపూడి గ్రామానికి చెందిన ఇద్దరు కలిసి గొంతు కోసి హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... రాత్రి 7 గంటల సమయంలో వీరయ్య తన తల్లిని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని సమీపంలోని క్లినిక్‌కు వైద్యం నిమిత్తం వెళుతుండగా సమీప గ్రామం చింతలపూడికి చెందిన నవీన్, అతని బావమరిది అత్తిలి కృష్ణ కలిసి వీరయ్య తల్లిని ద్విచక్ర వాహనం నుండి కిందికి లాగేశారు. అనంతరం వీరయ్యను కింద ▶ 2లో



మృతుడు వీరయ్య (ఫైల్)

మహిళ ఆత్మహత్య

దోషులపై చర్యలు తీసుకోవాలని బంధువుల ఆందోళన

ప్రజాశక్తి - రెంటచింతల

ఉంగరం అపహరణతో ఇంటిదగ్గరకొచ్చి దుర్భాషలాడడాన్ని అవమానంగా భావించి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన రెంటచింతలలోని అంబేద్కర్ కాలనిలో శుక్రవారం సంభవించింది. ఎస్ఐ సీహెచ్ నాగార్జున తెలిపిన వివరాలిలా వున్నాయి. కొత్తపల్లి వాణి(36) ఆడేపు సరిత గృహంలో చోరీ చేసిందని, దీనిపై కుల పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగింది. ఆ తరువాత ఆ ఉంగరాన్ని ఎక్కడ విక్రయించావంటూ వాణిని నిలదీయడంతో అవమానంగా భావించి ఈనెల 4న గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పిడుగురాళ్లలోని ప్రైవేట్ ఆసుపత్రిలో శుక్రవారం మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం గురజాల ఆసుపత్రికి తరలించారు. అయితే ఆత్మహత్యకు కారణమైన దోషులపై చర్యలు తీసుకోవాలంటూ గురజాల పట్టణంలోని బ్రహ్మనాయుడు సెంటర్లో వాణి మృతదేహంతో నిరశన రాస్తారోకో చేశారు. ఆడెపు సరితతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేయాలని మృతురాలు బంధువులు ఆందోళన చేపట్టారు. కారంపూడి సీఐ టీవీ శ్రీనివాసరావు, పలువురు ఎస్ఐలు రంగ ప్రవేశం చేసి సర్దిచెప్పడంతో నిరశనను విరమించారు. మృతురాలికి ముగ్గురు సంతానం ఉన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనేరు బజారులో ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. నిర్వాహకులైన ఇరువురు మహిళలను, ఒక యువతిని అదుపులోకి తీసుకోగా, విటుడు పరారయ్యాడు. అయితే నిర్వాహకులకు విటుడు ఫోన్పే ద్వారా నగదు చెల్లించడంతో దాని ఆధారంగా అతనిపై, పట్టుబడిన మహిళలపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జేఏసీ కసరత్తు

ప్రజాశక్తి- మంగళగిరి : విజయవాడ గాంధీనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాన్‌గెజిటెడ్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ ప్రతినిధులు అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ సి.డి. రమణను మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ప్రతినిధులు తమ డిపార్ట్‌మెంట్‌లోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీనిపై అధ్యక్షులు విద్యాసాగర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర జేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి. కిషోర్‌బాబు, ఆర్కైవ్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్. వీరస్వామి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పి. వెంకటేష్, షేక్ చాన్‌బాషా పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే వైకల్యం తప్పదు

ప్రజాశక్తి - మంగళగిరి

కుష్టు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం తప్పదని ఎయిమ్స్ వైద్యశాల డెర్మటాలజీ హెచ్ ఓ డి డాక్టర్ హరిత అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి 30 వ తేదీ వరకు కుష్టు వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహించనున్నారు. శిబిరాల్లో పాల్గొననున్న ఆశాలు, ఏఎన్ఎంలు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి లక్షణాలను పరిశీలించి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే ప్రక్రియ ను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఇందిరా నగర్, కుప్పురావు కాలనీ, మార్కండేయ కాలనీ ఏఎన్ఎంలు ఆశాలకు గురువారం మంగళగిరి గణపతి నగర్ లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రంలో శిక్షణ ఇచ్చారు. అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి అనూష ఆధ్వర్యంలో ఎయిమ్స్ డెర్మటాలజీ హెచ్ ఓ డి డాక్టర్ హరిత మాట్లాడుతూ, చర్మంపై తెలుపు, రాగి రంగులో స్పర్శ లేని మచ్చలు ఉన్నా, వెంట్రుకలు రాలిపోతున్నా కుష్టు వ్యాధి లక్షణంగా గుర్తించి ఆసుపత్రికి పంపాలని తెలిపారు. దీనిని ముందస్తుగా గుర్తిస్తే శాశ్వతంగా నివారించవచ్చునని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం బారిన పడతారని తెలిపారు. గతం కంటే బాధితులు తగ్గినప్పటికీ, పలువురులో లక్షణాలు కనిపిస్తున్నాయని తెలిపారు. వారిని సైతం గుర్తించి చికిత్స అందించగలిగితే కుష్టు వ్యాధి నివారణ రహిత మంగళగిరి లక్ష్యాన్ని సాధించవచ్చునని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జోసఫ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

సోషలిజం వైపు యువత చూపు

(మొదటి పేజీ తరువాయి)



సభలో మాట్లాడుతున్న వై నేతాజీ

తగిన హక్కులుంటాయని, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తగిన హామీ ఉంటుందని చెప్పారు. పెట్టుబడిదారి వ్యవస్థలో ఉద్యోగాలు కోల్పోవడం తప్ప కొత్తగా రావన్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళ భాగస్వామ్యం చాలా తక్కువగా ఉందని, మహిళలకు తగిన అవకాశాలు ఇవ్వకుండా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందదని చెప్పారు. సోషలిజం వైపు ప్రజలను మరింత ఆకర్షితులను చేసేందుకు తగిన కృషి జరగాలన్నారు. దేశంలోకి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని పాలకులు గొప్పగా చెప్పుకుంటున్నా నిరుద్యోగం ఎందుకు తాండవిస్తోందని ప్రశ్నించారు. పెట్టుబడిదారి విధానం శాశ్వతంగా ఉంటే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సోషలిజం అంటే భయమన్నారు. ప్రపంచం మొత్తం మీద పెట్టుబడిదారులకు ట్రంపు ప్రతినిధిగా పనిచేస్తున్నారని తెలిపారు. అమెరికాలో ఇటీవల నిర్వహించిన సర్వేలో అక్కడి యువత, విద్యార్థులు సోషలిజం కావాలని కోరుకుంటున్నారని వెల్లడి కావడంతో ట్రంప్ బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. అందువల్లే న్యూయార్క్ మేయర్ ఎన్నిక తరువాత ట్రంప్‌లో కలవరం ప్రారంభమైందన్నారు. ప్రజలకు డాలర్‌పై నమ్మకం పోయిందని, అందుకే డాలర్లు దాచుకోకుండా బంగారం కొంటున్నారని తెలిపారు. అయితే చైనా కరెన్సీ యువాన్‌పై నమ్మకం పెరిగిందన్నారు. చైనాను దెబ్బతీయడానికి ట్రంప్ ఎన్నో కుయుక్తులు పన్ను పన్నుతున్నారని, పక్క దేశాలను రెచ్చగొడ్తున్నారని తెలిపారు. చైనాలో తయారవుతున్న వస్తువులు ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ అవుతున్నాయని తెలిపారు. చైనా శాస్త్ర సాంకేతికంగా ముందజలో ఉందన్నారు. దేశంలో కూడా మోడీ పెట్టుబడిదారులకు అండగా ఉంటున్నారన్నారు. విద్యుత్ పంపిణీని ప్రైవేటు పరం చేస్తూ త్వరలో కొత్త చట్టం రాబోతుందని దీనివల్ల ఉచిత విద్యుత్‌కు తిలోదకాలు ఇచ్చినట్టేనన్నారు. ప్రజలు, యువకులు, కార్మికులు మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్నారన్నారు. మోడీపై ఉన్న భ్రమలు తొలగిపోతున్నాయని, అందువల్లే 2024 ఎన్నికల్లో బిజెపికి సీట్లు గణనీయంగా తగ్గాయని అన్నారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, పుదుశ్చేరి విద్యాలయంలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎబివిపి ఓడిపోయిందన్నారు. యువత, విద్యార్థులు వామపక్షాలు, సోషలిజం వైపు మొగ్గుచూపుతున్నారడనానికి ఈ ఎన్నికలు నిదర్శనమని చెప్పారు. దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతుందన్నారు. వృద్ధి రేటు 4 శాతం నుంచి ఒక శాతానికి పడిపోయిందని, ఉద్యోగాలు కల్పించడం లేదని చెప్పారు. గూగుల్ లాంటి సంస్థల వల్ల సమాచారం తెలుస్తుందే తప్ప ఆశించిన ఉద్యోగాలు రావన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వల్ల 300 ఉద్యోగాలే వస్తాయన్నారు. ఉచితంగా 800 ఎకరాల భూములు పొంది గూగుల్ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం తప్ప ప్రజలకు ఉద్యోగాలు కల్పించడం లేదన్నారు. అదే విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ వల్ల 30 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. పరిశ్రమలు, పెట్టుబడిదారుల వల్ల ఉద్యోగాలు రాకపోగా వారి వల్ల ప్రజలకు కొత్త సమస్యలు రాకూడదన్నారు. విశాఖలో గూగల్ డేటా సెంటర్ వల్ల విద్యుత్ వినియోగం, నీటి సరఫరా భారీగా కేటాయించాల్సి వస్తుందన్నారు. తద్వారా విశాఖ వాసులకు ఇబ్బందులు తప్పవన్నారు. సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు, కె.నళినీకాంత్, ఎన్.భావన్నారాయణ, బి.వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు అరుణ పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న పాశం రామారావు



సోషలిజం ద్వారానే సమానత్వం : బాబూరావు

(మొదటి పేజీ తరువాయి)

పేదలను ఆదుకుంటామని, దేశంలో నల్లధనం బయటకు తెస్తామని, ప్రతి ఒక్కరికి రూ.15 లక్షలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోడీ ఇప్పటి వరకు ప్రజలకు 15 పైసలు ఖాతాల్లో వేయలేదని, నల్లధనం గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. బ్యాంకు ఖాతాలు తెరిచిన ప్రజలకు కనీస బ్యాలెన్సులేదని జరిమానాలు పడుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు ప్రతినిధిగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని, అంబాని, అదానిలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. దేశంలో నల్లధనం పెరగడానికి మోడీ పెట్టుబడిదారులకు అనుకూల విధానాలే కారణమన్నారు. గత 11 ఏళ్ల కాలంలో వ్యవసాయ, సేవా రంగాలు సంక్షోభంలో ఉండగా కార్పొరేట సంస్థల అధిపతులు మాత్రం కుబేరులుగా మారుతున్నారని అన్నారు. సోషలిజంలో శ్రమకు తగిన గుర్తింపు ఉంటుందని, పెట్టుబడిదారి విధానంలో శ్రమ దోపిడీ జరుగుతుందని చెప్పారు.

ట్రంప్ సుంకాల వల్ల తీరని నష్టం : లక్ష్మణరావు

(మొదటి పేజీ తరువాయి)

సీరియస్‌గా స్పందించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ.20 వేల కోట్ల ఎగుమతులు స్తంభించాయన్నారు. 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పడిన తరువాత సుంకాలు రద్దు చేయాలని చెప్పిందని, కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా ట్రంప్ ఇష్టానుసారంగా సుంకాలు విధిస్తున్నారని అన్నారు. భారత్‌పై 50 శాతం సుంకాలు విధించిన ట్రంప్ చైనాపై 200 శాతం విధించినా చైనా లెక్కచేయలేదన్నారు. చైనా ఉత్పత్తులు, అపార ఖనిజాలు రాకపోతే అమెరికా ఇబ్బందులు పడుతుందన్నారు. ప్రపంచీకరణ తరువాత పెట్టుబడిదారులు తమ రూపాన్ని మార్చుకుంటున్నారని, కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారని, ఇందులోభాగంగానే 8 గంటల పని విధానాన్ని తొలగించి 12, 13 గంటలు పనివిధానాన్ని తీసుకువస్తున్నారని వివరించారు. పెట్టుబడిదారి విధానం వల్ల సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని చెప్పారు.

పత్తి కొనుగోలులో షరతులొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కొనాలని కోరారు. ప్రస్తుతం చేతికొస్తున్న పత్తిలో తేమ 20 శాతానికి మించి ఉన్నట్లు రైతులు చెబుతున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 8 నుండి 12 శాతం ఉండాలని, 8 శాతం మించితే ధరలో కోత విధిస్తారని, 12 శాతం మించితే కొనరని చెప్పారు. ఈ నేపథ్యంలో తేమ శాతం 20 శాతం పరిమితి ఇవ్వాలని, రంగు మారిన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కపాస్ కిసాన్ యాప్ సరిగా పనిచేయకపోవడంతో స్లాట్ బుకింగ్ సజావుగా జరగడం లేదన్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా నమోదు చేయించాలని కోరారు.

అప్పు ఇప్పించలేదని హత్య

(మొదటి పేజీ తరువాయి)

పడేశారు. వీరయ్యను నవీన్ పట్టుకొగా కృష్ణ కత్తితో గొంతు కోశాడు. తల్లిని మాత్రం అక్కడున్నవారు పక్కకు తీసుకెళ్లారు. అనంతరం ఇద్దరూ ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని కొనఊపిరితో ఉన్న వీరయ్యను తెనాలి వైద్యశాలకు తరలించగా కొద్దిసేపటికి మృతి చెందాడు. దుగ్గిరాలలో చికెన్ సెంటర్ నిర్వహించే కృష్ణకు వీరయ్యతో స్నేహం ఏర్పడింది. ఈ క్రమంలో నెలరోజుల క్రితం వీరయ్యను అప్పుగా డబ్బు ఇప్పించాలని కృష్ణ కోరగా ఇప్పించకపోవడంతో గొడవ జరిగింది. ప్రస్తుతం హత్యకు ఇదే కారణంగా భావిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలో ఇటువంటి సంఘటన ఎప్పుడూ జరగలేదని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

భవన నిర్మాణానికి ఎన్ఆర్ఐ వితరణ

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం గుడివాడ లో సామాజిక భావన నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ యడ్లపాటి రాకేష్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ మేడూరి బసవపన్నయ్య, సత్యవతి దంపతుల కుమార్తె, ప్రవాసాంధ్రులు డాక్టర్ యలవర్తి రంగనాయకి సహకారంతో రూ. 20 లక్షలు అంచనా తో ప్రతిపాదించిన భవనానికి బసవ పున్నయ్య కుమారుడు మేడూరి మోహన రావు శంకుస్థాపన చేశారు. దాత రంగనాయకి తొలి విడతగా పంపిన రూ.7.50 లక్షలను మోహనరావు సర్పంచికి అందించారు. రూ.20 లక్షలతో సామాజిక భవన నిర్మాణానికి ముందుకు వచ్చిన డాక్టర్ రంగనాయకి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. మోహనరావును సత్కరించారు. కార్యక్రమంలో కావూరి చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ అరుణకుమారి, మాజీ సర్పంచ్ మాతంగి రత్నం, బొద్దులూరి శివరామకృష్ణయ్య, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి తెనాలి

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో శుక్రవారం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ వి ప్రియాంక ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా నవంబర్ 7వ తేదీన దేశవ్యాప్తంగా క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న నేపథ్యంలో పట్టణంలో కూడా చేపట్టినట్లు చెప్పారు. క్యాన్సర్ ను ముందుగా గుర్తించడమే లక్ష్యంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలో ప్రతి ఏటా సుమారు 7 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయని, అధిక శాతం నయం కానీ స్థితిలో ఉన్నాయని చెప్పారు. ముందుగా గుర్తించేందుకు అవసరమైన స్క్రీనింగ్ పై ప్రజలలో అవగాహన పెంచుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎస్ ఉమాకాంత్, ఎ బాలచంద్రమౌళి, సిహెచ్ ప్రసన్న పుష్పలత, బి మల్లేశ్వరరావు, డి శ్రీనివాసరావు , ఎం రత్నాకరరావు, షేక్ రషీద్, షేక్ నవీద్, సయ్యద్ కరిముల్లా, ఎస్ శరత్ బాబు, డి శ్రీనివాసరావు, ఎ వేణుగోపాలరావు, రమణ, రవి కుమార్ పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో జూదరులు

ప్రజాశక్తి - నకరికల్లు

కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై కె.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం చాగల్లు గ్రామం నుంచి చీమలమర్రి గ్రామం వెళ్లే డొంక రోడ్డులో ఖాళీగా ఉన్న పొలంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు చేసి 12 మందిని అదుపులోకి తీసు కున్నామని చెప్పారు. వారి నుంచి రూ. 20 వేల 450లు, 16 ద్విచక్ర వాహనాలు, మూడు పందెం కోళ్లను స్వాధీ నం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. సుమారు 20 మంది వరకు పారిపోయారని తెలిపారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వెల్దుర్తి

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు రూ. 29 లక్షల 72 వేలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. కార్య క్రమంలో నియోజవర్గం పరిధిలోని పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభంలోనే గుర్తిస్తే క్యాన్సర్ నుంచి విముక్తి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే క్యాన్సర్ మహమ్మారి నుండి విముక్తి పొందవచ్చునని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఇజాస్ అబ్దుల్ రహమాన్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రం దుగ్గిరాలలో క్యాన్సర్ పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముందస్తు పరీక్షలు నిర్వహించి క్యాన్సర్‌ను గుర్తిస్తే క్యాన్సర్‌పై విజయం సాధించ వచ్చునన్నారు. స్క్రీనింగ్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొగాకు, ఊబకాయం, మద్యం సేవించడం వలన ప్రతి ముగ్గురిలో ఒకరు క్యాన్సర్ బారిన పడుతున్నరన్నారు. ఎక్కు వగా రొమ్ము, ఊపిరితిత్తులు, కొలోన్ క్యాన్సర్ బారిన పడు తున్నారన్నారు. ఆహారపు అలవాట్లు మార్చుకోవటం సరైన వ్యాయా మం చేయటం దుర్వసనాలకు దూరంగా ఉండటం వలన క్యాన్సర్ మహమ్మారి బారిన పడకుండా ఉండవచ్చు నన్నా రు. కార్యక్రమంలో సిబ్బంది సునీత భాగ్య లలిత బాజీ హుందాద్ అలీఖాన్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION), AT: GUNTUR
O.S. NO. 524 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff

AND

1). Sirisha Mahila Podupu Sangham, Rep. by it's President Raavi Sirisha, W/o. Krishna & Secretary, Miriyala Bhagya Lakshmi, W/o. Venkata Mohana Rao, R/o. Door No.4-8-32, 8/8 Lane, Brodipet, Gunturu-522002.
2) Raavi Sirisha, W/o. Krishna, Miriyala Bhagya Lakshmi, W/o. Venkata Mohana Rao, R/o. Door No.4-8-32, 8/8 Lane, Brodipet, Guntur-522002.
3). Miriyala Bhagya Lakshmi, W/o. Venkata Mohana Rao, R/o. Door No.9-13-65, 5/2 Lane, Brodipet, Guntur-522002.
4). Srungarapati Mary, W/o. Babu, R/o. Door No.2-42-2, 5/2 Lane, Brodipet, Guntur-522002
5). Barma Mani, W/o. Kranthi Kumar, R/o. Door No.2-29-9, 9/2 Lane, Brodipet, Guntur-522002
6). Kukkamalli Amala, W/o. Jocob, R/o. Door No.2-11-7/1, 7/2 Lane, Brodipet, Guntur-522002
7). Paleti Ajitha, W/o. Babu Rao, R/o. Door No.2-22-2, 5/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
8). Kukkamalla Yemelamma, W/o. Venkateswara Rao, R/o. Door No.2-12-3, 3/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
9). Kuraganti Shalini D/o. Vijaya Babu, R/o. Door No.10-4-5, 4/5 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
10). Bulla Jyothi, W/o. Anil, R/o. Door No.2-12-2, 5/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
11). Bandila Desitha, W/o. Guravaiah, R/o. Door No.8-19-1, 9/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.

..... Defendants

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు **ది.24.11.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిని కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.24.11.2025
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడిపేట బ్రాంచి, గుంటూరు
వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్,
ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

MACHERLA MUNICIPALITY

e-procurement tender notice Roc.No.250/2019/E1, Dt: 07-11-2025
NIT: No.26/2025-26 to 31/202526, 33/2025-26 to 45/2025-26 50/2025-26 56/2025-26 to 57/2025-26 and 61/2025-26 (Twentu Six Works Only)

DMF Grand - PAUDA Grant - BPS-2019 & LRS-2020
Grant and General Fund Rs.340.00 Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurment.gov.in officer inviting bids Commissioner, Macherla Municipality, Macherla, Andhra Pradesh.

Bid Document Download Start Date : 08-11-2025 at 10:00 A.M.
Bid Document Download End Date : 24-11-2025 at 03:00 P.M.
Last date & Time for receipt of Bids : 24-11-2025 at 04:00 P.M.
Price Bid Opening Date : 24-11-2025 at 04:00 P.M.
Ph: **9849905838**

Sd/- Commissioner, Macherla Municipality

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ వెంకట లక్ష్మి ఆగ్రో ప్రొడక్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్, శ్రీ ఘంటా శ్రీనివాసరావు, తండ్రి: జగన్నాధ రావు, ఫ్లాట్ నెం. 203, మౌర్య క్లాసిక్, 1వ లేన్, శ్యామలా నగర్, గుంటూరు, ఏపి-522006. **సహ-ఋణగ్రహీత/హామీదారు: శ్రీ ఘంటా జగన్నాధ రావు,** తండ్రి: మస్తానయ్య, చట్టపరమైన వారసులు మరియు ఇతరులు ప్రాతినిధ్యం వహిస్తున్న మరణించిన వారి ఎస్టేట్. **2ఏ. శ్రీమతి ఘంటా తిరుపతమ్మ,** భర్త: జగన్నాధ రావు, డి.నెం. 4-304, 1వ లేన్, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఏపి-522616. **2బి. శ్రీ ఘంటా శ్రీనివాసరావు,** తండ్రి: జగన్నాధ రావు, ఫ్లాట్ నెం. 203, మౌర్య క్లాసిక్, 1వ లేన్, శ్యామలా నగర్, గుంటూరు, ఏపి- 522006. **2సి. శ్రీ ఘంటా కిషోర్ బాబు,** తండ్రి: జగన్నాధ రావు, డి.నెం. 4-304, 1వ లేన్, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఏపి-522616. **2డి. శ్రీమతి తేలప్రోలు భాగ్యలక్ష్మి,** తండ్రి: జగన్నాధ రావు, డి.నెం. 4-304, 1వ లేన్, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఏపి-522616. **3) శ్రీమతి ఘంటా సాయి దివ్య,** భర్త: శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం. 203, మౌర్య క్లాసిక్, 1వ లేన్, శ్యామలా నగర్, గుంటూరు, ఏపి-522006. **4) మెస్సర్స్ తిరుమల టీని ఆయిల్ మిల్స్,** లేట్ శ్రీ ఘంటా జగన్నాధ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న అతని చట్టపరమైన వారసులు & శ్రీమతి ఘంటా తిరుపతమ్మ, డి.నెం. 4-304, 1వ లేన్, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఏపి-522616.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ వెంకట లక్ష్మి ఆగ్రో ప్రొడక్ట్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 02.08.2018** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 04-02-2019**న సెక్యూర్డ్ అస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

1. ఏపి, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, కెనరా బ్యాంక్ దగ్గర, బాలాజీ నిలయం ఎదురుగా, పండరీపురం, ఆర్.ఎస్.నెం.146, 1వ లేన్, డి.నెం.4-304లో 363.00 చ.గ.ల విస్తీర్ణంలో నివాస ఖాళీ స్థలం (121+242) శ్రీ ఘంటా జగన్నాధ రావు, తండ్రి: మస్తానయ్య గారి పేరున కలదు.(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్స్ నెం. 1785/1974, తేది: 04.04.1974 మరియు 1788/1974, తేది: 04.04.1974) ఐటమ్ నెం.1: ఆర్.ఎస్.నెం. 146, డి.నెం.4-304, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1785/1974, తేది: 04.04.1974కు **హద్దులు: తూర్పు:** సర్కార్ రోడ్డు, **పడమర:** సర్కార్ రోడ్డు, **ఉత్తరం:** సొంత ఆస్తి, **దక్షిణం:** సొంత ఆస్తి. విస్తీర్ణం: 242.00 చ.గ.లు. **ఐటమ్.నెం. 2:** ఆర్.ఎస్.నెం.146, డి.నెం.4-304, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1788/1974, తేది: 04-04-1974కు **హద్దులు: తూర్పు:** సర్కార్ రోడ్డు, **పడమర:** సర్కార్ రోడ్డు, **ఉత్తరం:** సొంత ఆస్తి, **దక్షిణం:** సి రోశయ్య & ఇతరుల ఆస్తి. విస్తీర్ణం: 121.00 చ.గ.లు.

2. ఏపి, గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, వింజనంపాడు గ్రామం మరియు పంచాయతీ, కొర్నెపాడు శివారు లో ఆర్.ఎస్.నెం. 611 & 611/1, సమీప డి.నెం.11-146లో 1016.80 చ.గ.ల నివాస ఖాళీ స్థలం శ్రీమతి ఘంటా సాయి దివ్య, భర్త: శ్రీనివాసరావు గారి పేరున కలదు. హద్దులు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2009/2011, తేది: 27-05-2011) **తూర్పు:** నాగ రత్తమ్మ గారి ఆస్తి, **పడమర:** ఆవ్వారు వెంకట రావు గారి ఆస్తి, **ఉత్తరం:** 4 గజాల వెడల్పు బజారు, **దక్షిణం:** కె.చిన్న సాంబయ్య గారి ఆస్తి.

3. ఏపి, పల్నాడు జిల్లా, చిలకలూరి పేట మండలం, గణేష్శ్వరి పాలెం, మెయిన్ రోడ్డు, వాటర్ ట్యాంక్ దగ్గర, కుక్కపల్లివారిపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం.204లో ఎకరా 0.50 సెంట్లు లేదా 2420.00 చ.గ.ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు అందు అనుమతి లేని ప్లాన్ ప్రకారం నిర్మించిన పాత పెంకుటి ఇల్లు శ్రీ ఘంటా జగన్నాధరావు, తండ్రి: మస్తానయ్య గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 487/1987, తేది: 22.01.1987) **తూర్పు:** సర్కార్ రోడ్డు, **పడమర:** విక్రేత యొక్క ఆస్తి, **ఉత్తరం:** కూనిశెట్టి పూర్ణచంద్రరావు గారి ఆస్తి, **దక్షిణం:** గుజ్జుల వెంకట రెడ్డి గారి ఆస్తి.

4. ఏపి, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, కోటప్పకొండ రోడ్డు, ఎన్.టి.ఆర్ విగ్రహం దగ్గర, యాదవల్లి గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం.247-ఏ, 208బి & 219లో 3485 చ.గ.లు (2904.00 చ.గ.లు + 581.00 చ.గ.లు) నివాస స్థలం మరియు అందు అనుమతి లేని ప్రణాళిక లేకుండా నిర్మించిన పాత షెడ్‌లు మెస్సర్స్ తిరుమల టీనీ ఆయిల్ మిల్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి ఘంటా తిరుపతమ్మ, భర్త: జగన్నాధ రావు మరియు శ్రీ ఘంటా జగన్నాధ రావు, తండ్రి: మస్తానయ్య గారి పేరున కలదు. హద్దులు: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్స్ నెం. 3243/1983, తేది: 24.11.1983 మరియు 3091/1988, తేది: 17.12.1988). **ఐటమ్ నెం.1:** రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3243/1983, తేదీ: 24.11.1983కు హద్దులు: **తూర్పు:** జవ్వాజీ కోటయ్య & ఇతరుల ఆస్తి, **పడమర:** జవ్వాజీ కోటయ్య గారి ఆస్తి **ఉత్తరం:** బజార్, **దక్షిణం:** వారణాసి నరసింహారావు & జూపూడి కృష్ణ మూర్తి గారి ఆస్తి. విస్తీర్ణము: ఎకరా 0.60 సెంట్లు లేదా 2904.00 చ.గ.లు. **ఐటమ్.నెం. 2:** రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3091/1988, తేది: 17.12.1988: **తూర్పు:** విక్రేత ఆస్తి, **పడమర:** 20 లింకుల మార్గం, **ఉత్తరం:** జవ్వాజీ వెంకటేశ్వర్లు & ఇతరుల ఆస్తి, **దక్షిణం:** విక్రేత ఆస్తి. విస్తీర్ణం: 581.00 చ.గ.లు.

5. ఏపి, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, కోటప్పకొండ రోడ్డు, ఎన్.టి.ఆర్ విగ్రహం దగ్గర, టొబాకో గోడౌన్ పక్కన, యాదవల్లి గ్రామం మరియు పంచాయతీ, ఆర్.ఎస్.నెం.220/2, 247/ఏ, బి & సి2 లో విస్తీర్ణం ఎకరా 2.50 సెంట్లు (ఎకరా 1.67 సెంట్లు + ఎకరా 0.58 సెంట్లు + ఎకరా 0.25 సెంట్లు) గల నివాస స్థలం శ్రీ ఘంటా జగన్నాధరావు, తండ్రి: మస్తానయ్య గారి పేరున కలదు. హద్దులు: **ఐటమ్.నెం.1:** ఆర్.ఎస్.నెం.247/ఏ & బి లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1283/1987, తేదీ: 20.07.1987 ఆస్తికి హద్దులు: **తూర్పు:** ధూపిశెట్టి గోపయ్య & ఇతరుల ఆస్తి, **పడమర:** ఆర్.ఎస్. నెం. 220/సి2, **ఉత్తరం:** వెలగశెట్టి రాఘవయ్య గారి ఆస్తి, **దక్షిణం:** ఆర్.ఎస్.నెం. 247/సి2. విస్తీర్ణం: ఎకరా 1.67 సెంట్లు. **ఐటమ్.నెం.2:** ఆర్.ఎస్.నెం.247/సి2 లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1283/1987, తేది: 20.07.1987కు హద్దులు: **తూర్పు:** ధూపిశెట్టి గోపయ్య & ఇతరుల ఆస్తి, **పడమర:** ఆకుల వెంకటేశ్వర్లు & ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ఆర్.ఎస్.నెం.247/ఏ, **దక్షిణం:** డొంక. విస్తీర్ణం: ఎకరా 0.58 సెంట్లు. **ఐటమ్.నెం.3:** ఆర్.ఎస్.నెం.220/2 లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1283/1987, తేది: 20.07.1987ఆస్తికి హద్దులు: **తూర్పు:** ధూపిశెట్టి గోపయ్య & ఇతరుల ఆస్తి, **పడమర:** బి.చంద్రయ్య & ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** వెలగశెట్టి రాఘవయ్య గారి ఆస్తి, **దక్షిణం:** బి.ఏడుకొండలు & ఇతరుల ఆస్తి. విస్తీర్ణం: ఎకరా 0.25 సెంట్లు.

తేది: 31.10.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: ఋణగ్రహీత/లు: మెస్సర్స్ శంకర సాయి కాటన్ ట్రేడర్స్, డి.నెం. 9-71, ఎన్.హెచ్-5, లాల్‌పురం రోడ్డు, గుంటూరు, ఏపి-522003. **యజమాని: శ్రీ అన్నెం రమణా రెడ్డి,** తండ్రి: అన్నెం పెద్ది రెడ్డి, డి.నెం. 19-11-06, బోయపాటివారి వీధి, సంగడిగుంట, గుంటూరు బజార్, గుంటూరు, ఏపి-522003. **హామీదారులు: 1) శ్రీ అన్నెం వెంకట నాగ శివ రెడ్డి,** తండ్రి: రమణా రెడ్డి, డి.నెం.19-11-20, బోయపాటివారి వీధి, సంగడిగుంట, గుంటూరు బజార్, గుంటూరు, ఏపి-522003. **2) శ్రీమతి మాచెర్ల కాశమ్మ,** భర్త: కాశయ్య, డి.నెం: 19-15-334, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, 10వ లేన్, గుంటూరు, ఏపి-522003.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ శంకర సాయి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 24.11.2022** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 02-02-2023**న సెక్యూర్డ్ అస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఏ) గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లచెరువు సెంటర్ దగ్గర, రామ్ రహీమ్ కాలనీ, టి.ఎస్.నెం.731, వార్డు నెం.22, డి.నెం.68-34-1962 పక్కన 106.80 చ.గ.ల తనఖా పెట్టిన ఖాళీ స్థలం శ్రీ అన్నెం రమణారెడ్డి, తండ్రి: పెద్దిరెడ్డి గారికి చెందిన ఆస్తికి హద్దులు: **తూర్పు:** ఇతరుల ప్లాట్ నెం.34, **దక్షిణం:** ఈ.చెన్నమ్మ గారి ఆస్తి, **పడమర:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.15&16.

బి) గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు రోడ్డు, ఆదర్శ నగర్, అంకిరెడ్డిపాలెంలోని డి.నెం.118, వార్డ్ నెం.25, కొత్త డి.నెం.88-7-2955, డి.నెం. 25-16-300లో 370.00 చ.గ.ల లో 37.00 చ.గ.ల అవిభక్త వాటాలో శివ కృష్ణ గ్రాండ్, మొదటి అంతస్తు, నివాస ఫ్లాట్ నెం. 102 శ్రీ అన్నెం వెంకట నాగ శివ రెడ్డి, తండ్రి: రమణా రెడ్డి పేరు మీద కలదు. (బిల్ట్ అప్ ఏరియా:1014 చ.అ.లు) హద్దులు: **తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** లిఫ్ట్, మెట్లు & కామన్ కారిడార్, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

సి) గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, నిడుముక్కల గ్రామం & పంచాయితీ, ఫ్లాట్ నెం.11లోని ఆర్.ఎస్.నెం.96, 98, 99/1 & 99/2లో ఉన్న 165.00 చ.గ.ల తనఖా పెట్టిన ఖాళీ స్థలం శ్రీ అన్నెం వెంకట నాగ శివ రెడ్డి, తండ్రి: రమణా రెడ్డి గారికి చెందినది హద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నెం.12, **దక్షిణం:** ఇతరుల ఆస్తి, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 10.

తేది: 31-10-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: ఋణగ్రహీత: 1ఎ) మెస్సర్స్ జి.ఎం.కె. కాటన్ ట్రేడర్స్, కేరాఫ్ మెస్సర్స్ పార్వతి పరమేశ్వర కాటన్ ట్రేడర్స్, డి.నెం. 1141/1 & 2, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522003. **1బి) మెస్సర్స్ జి.ఎం.కె. కాటన్ ట్రేడర్స్,** కేరాఫ్ జై శ్రీ రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చింతపల్లిపాడు రోడ్డు, కర్నూతల, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **1సి) శ్రీ గండికోట మల్లికార్జున రావు (ప్రొప్రయిటర్),** డి.నెం. 8-13-61, 11వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. **2. సహ-ఋణగ్రహీత మరియు హామీదారులు: 2బి) శ్రీమతి కర్నాటి రామ దేవి,** భర్త: గండికోట మల్లికార్జున రావు, డి. నెం: 8-13-61, 11వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు - 522 001. **2బి) శ్రీమతి గండికోట లింగమ్మ,** భర్త: మాల్యాద్రి, డి. నెం: 8-12-19/1, 9వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు - 522 001. **2సి) శ్రీ గండికోట రమేష్ బాబు** తండ్రి: మాల్యాద్రి, డి. నెం: 8-12-19/1, 9/2 లైన్, నెహ్రూ నగర్, గుంటూరు-522001. **2 డి) శ్రీ గండికోట సుబ్రహ్మణ్యం** తండ్రి: మాల్యాద్రి, డి.నెం: 8-3-213/బి, బుచ్చయ్య తోట, 5వ లైన్, మసీదు వెనుక, నెహ్రూ నగర్, గుంటూరు-522001. **2ఈ) శ్రీ జయంతి లాల్ (హామీదారు)** తండ్రి: తేజరాజ్ జీ, డి.నెం: 24-9-114, 1వ అంతస్తు, రాయబహదూర్ మేడ, ఆర్. అగ్రహారం, గుంటూరు-522004.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ జి.ఎం.కె. కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 06.06.2020** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 29-09-2020**న సెక్యూర్డ్ అస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

1. పాత గుంటూరు, నెహ్రూ నగర్, 9వ లైన్, పాత వార్డు నెం. 5, కొత్త వార్డు నెం. 12, కొత్త డోర్ నెం. 39-6-525, పాత డోర్ నెం. 8-12-19/1, డోర్ నెం. 421 లో నివాస ప్లాట్లతో చుట్టుముట్టబడిన 244 చదరపు గజాల స్థలం శ్రీమతి గండికోట లింగమ్మ గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8719/1992, తేదీ 16.09.1992). **హద్దులు: ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** బండ్ల సాంబయ్య గారి ఆస్తి, **తూర్పు:** మున్నంగి వెంకటేశ్వర రావు గారి ఆస్తి, **పడమర:** పిట్లంశెట్టి లోకేశ్వర రావు గారి ఆస్తి.

2. గుంటూరు, నెహ్రూ నగర్, కొత్త గుంటూరు రైల్వే స్టేషన్ రోడ్డు, డోర్ నెం. 39-3-208కు ఎదురుగా, డోర్ నెం. 415/బి లో నివాస ప్లాట్లతో చుట్టుముట్టబడిన 270 చదరపు గజాల స్థలం శ్రీ జి. మల్లికార్జున రావు గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9436/2002 మరియు 9437/2002, తేదీ 27.12.2002). **హద్దులు: ఉత్తరం:** కె. వసంత రావు గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **తూర్పు:** పట్టేల తులసమ్మ గారి ఆస్తి, **పడమర:** పట్టేల తులసమ్మ గారి ఆస్తి.

తేది: 31-10-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

160 ఎకరాల్లో మిర్చి పంట నష్ట

ప్రజాశక్తి - మాచర్ల

తుపాను వల్ల మాచర్ల వ్యవసాయ సంచాలకుని పరిధిలో 160 ఎకరాల్లో మిర్చిపైరు దెబ్బతిన్నట్లు ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. వెల్దుర్తి మండలం హనుమాపురం తండా చెరువు గట్టు తెగిపోవటంతో ఈ నష్టం జరిగిందని, 136 మంది గిరిజన రైతులు నష్టపోయారని తెలిపారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు నివేదించామని, మిగతా ప్రాంతాల్లో పెద్దగా నష్టం లేదని అన్నారు.



సచివాలయం,ఉప ఖజానా కార్యాలయాలు ప్రారంభం

ప్రజాశక్తి - రాజుపాలెం

మండల కేంద్రంలో సచివాలయ, ఉప ఖజానా కార్యాలయాలను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రారంభించారు. మరోచోటుకు తరలించిన తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ప్రజా దర్బార్‌లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నాయకు డి.నాగేశ్వరరావు, వెంకట్రామిరెడ్డి, ఎ.నరసింహారావు, పి.సాంబశివరావు పాల్గొన్నారు.

డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్‌ను కలిసిన ఎన్జీవో నాయకులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఉప ఖజానా కార్యాలయాన్ని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ మోహన్‌రావు శుక్రవారం సందర్శించగా ఆయన్ను ఎన్జీవో నాయకులు కలిసి సత్కరించారు. ఉద్యోగుల సమస్యలను వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు పెండెం మణిరావు, జనరల్ సెక్రెటరీ అంబేద్కర్, సభ్యులు జాన్‌వెస్లీ, ఇబ్రహీం, అశోక్, రాంబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి త్వరలో నిధులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రెంటచింతల

మాచర్ల నియోజకవర్గంలోని చారిత్రాత్మక సంపద పల్నాడుకే గర్వకారణమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సత్రశాలలోని శ్రీ గంగాభ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవస్థాన అభివృద్ధిపై ఎండోమెంట్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే శుక్రవారం సమీక్షించారు. ఎత్తిపోతల రంగనాయక, దత్తాత్రేయ స్వామి వార్ల ఆలయం, మాచర్ల చెన్నకేశవ స్వామి వారి ఆలయం, నాగార్జున సాగర్ భౌద్ధధామం, కారంపూడి వీర్ల దేవాలయం, అడిగొప్పల శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయాల అభివృద్ధికి, పూర్వ ప్రాభవానికి మనం కట్టుబడి ఉండాలని చెప్పారు. ఈ చారిత్రాత్మక ప్రాదేశాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపగా సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు కేటాయించి, పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఆలయ ప్రాంగణంలో శిథిలావస్థకు చేరిన ఉపాలయాలల్ని పునరుద్ధరించాలన్నారు. గర్భాలయంలోని మూలవిరాట్ మినహాయించి తదితర అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇంజినీరింగ్ విభాగం డీఈ శ్రీనివాస్, స్తపతి శ్రీనివాసరావు, ఏఈ జగదీశ్, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



పంటకాలం ముగిసే వరకూ పత్తి కొనుగోళ్లు : జెసి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

దళారులను ఆశ్రయించకుండా సిసిఐ కేంద్రాల్లోనే పత్తిని అమ్ముకోవాలని రైతులకు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే సూచించారు. సత్తెనపల్లి అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 8 మండలాలైన సత్తెనపల్లి, ముప్పాళ్ల, పెదకూరపాడు, క్రోసూరు, అమరావతి, రాజుపాలెం, బెల్లంకొండ, అచ్చంపేట మండలాల పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, రైతుసేవా కేంద్రం సిబ్బందికి సిసిఐ పత్తి కొనుగోలుపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ కనీస మద్దతు ధర క్వింటాళ్‌కు రూ.8,110 చొప్పున కొంటారని, ఇంతకంటే తక్కువ ధర మార్కెట్లో ఉన్నంత కాలం సిసిఐ కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలో పత్తి పంట దిగుబడులు ముగిసినట్లు వ్యవసాయ శాఖ ధ్రువీకరించే వరకూ కొనుగోలు కేంద్రాలు తెరిచే ఉంటాయని, రైతులు తొందరపాటు లేకుండా తమ పంటలో అధిక తేమ లేకుండా ఆరబెట్టుకోవాలని, ఇతర పదార్థాలు, గుడ్డి పత్తి లేకుండా నాణ్యమైన పంటను తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు సోమవారం నుండి శుక్రవారం వరకు ఉంటాయని, సెలవు రోజుల్లో కొనుగోలు చేయరని చెప్పారు. పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు మాట్లాడుతూ ఈ-క్రాప్‌లో నమోదు చేసుకున్న రైతుల పంటనే కొంటారని, ఈ-క్రాప్‌లో నమోదు కోసం రైతుసేవ కేంద్రాల్లో సంప్రదించాలని, సిఎం యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని వివరించారు. యాప్‌లో నమోదు అనంతరం పత్తి పంటను సిసిఐకి అమ్మడానికి కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌లో తనకు ఇష్టమైన కొనుగోలు కేంద్రాన్ని (జిన్నింగ్ మిల్లు), పంటను తెచ్చే తేదీని ఎంపిక చేసుకోవాలని వివరించారు. స్లాట్ బుకింగ్ అయిన రైతు తన పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే సిసిఐ కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిసిఐ ప్రతినిధి కెవిఎన్ ఉపేంద్ర కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోమటినేని శోభారాణి, సత్తెనపల్లి ఎడిఎ రవిబాబు, క్రోసూరు ఎడిఎ మస్తానమ్మ, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


తేమ శాతాన్ని పరీక్షిస్తున్న జెసి సూరజ్ ధనుంజయ్

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : పట్టణ సిఐ


ట్రోఫీని అందుకుంటున్న విజేతలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు దోహదపడతాయని సత్తెనపల్లి అర్బన్ సిఐ ఎన్.నాగమహేశ్వరరావు అన్నారు. స్థానిక సత్తెనపల్లి శ్రీవైష్ణవి ప్రగతి కాలేజీలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ కేంద్ర గుంటూరు, పేస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో యువకులకు క్లస్టర్‌స్థాయి క్రీడల పోటీలు శుక్రవారం నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ 100 మీటర్లు, షాట్‌పుట్ తదితర అంశాల్లో పోటీలను సిఐ ప్రారంభించి మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమన్నారు. శారీరికంగా, మానసికంగా సమస్యలను ఎదుర్కొనే శక్తి క్రీడలతో వస్తుందన్నారు. మండల కార్యాలయ పరిపాలన అధికారి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సాధారణమని, గెలుపునకు ఓటమి నాంది అని చెప్పారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ జె.శ్రీనివాసరావు, శ్రీ వైష్ణవి ప్రగతి కళాశాల డైరెక్టర్లు డి.శివబ్రహ్మారెడ్డి, ఒ.శ్రీనివాసాచారి, పేస్ సొసైటీ సెక్రటరీ పారుపల్లి రమేష్, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం

ఘటనపై పలు అనుమానాలు - రక్షణ ఏర్పాట్లపై ఎమ్మెల్యే అసంతృప్తి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని కోట సెంటర్‌లో గల స్వాతి షాపింగ్ మాల్‌లో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు చెలరేగడంతో మాల్ పూర్తిగా పొగతో నిండి లోపలున్న సిబ్బంది, కష్టమర్లు ఉక్కిరిబిక్కిరయ్యారు. కొందరు మహిళా సిబ్బంది సొమ్మసిల్లి పడిపోయారు. సంఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న ఫైర్ శాఖ సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలతో వచ్చి మంటలను అదుపు చేశారు. 2వ అంతస్తులో పొగ ఎక్కువగా కమ్ముకోవడంతో మరోవైపు నిచ్చెన వేసుకొని గోడను పగులగొట్టి మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నించారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. మాల్‌ను పరిశీలించి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నష్టం వివరాలను మాల్ యాజమాన్యం వెల్లడించలేదు. ఇదిలా ఉండగా ఘటనా స్థలికి వెళ్లిన మీడియా ప్రతినిధులను ఫొటోలు, వీడియోలు తీయడానికి మాల్ సిబ్బంది అనుమతించలేదు. మాల్‌లో ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం ప్రమాద తీవ్రతను పెంచిందని స్థానికులంటున్నారు.

ఘటనపై పలు అనుమానాలు...

షాపింగ్ మాల్‌లో నాణ్యత లేని వస్త్రాలపై ప్రముఖ కంపెనీల ముద్రలేసి అధిక ధరలకు అమ్మడం, అవి రెండ్రోజులకే చిరిగిపోవడం వంటి సందర్భాలున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. మాల్ బ్యాంకు లావాదేవీలూ గత 6 నెలల నుండి ఆగిపోయినట్లు సమాచారం. 40 మందికి పైగా ఉన్న సిబ్బందిని 16 మందికి కుదించారని, ఉన్నవారికీ కొన్ని నెలల నుండి వేతనాలు సరిగా ఇవ్వడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో వినియోగదారుల, సిబ్బంది ప్రాణాలు పణంగా పెట్టి బీమా కోసం ప్రమాద కుట్రకు పాల్పడ్డారనే అనుమానాలున్నాయి. ఇటీవల నరసరావుపేట పట్టణ సమీపంలో ఒక సూపర్ మార్కెట్‌లో అగ్ని ప్రమాదం జరిగితే రూ.1.40 కోట్ల బీమా దక్కింది.

9న చైర్మన్ల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - బెల్లంకొండ: మండలంలో ఆదివారం జరగబోయే సొసైటీ ఆంజనేయ స్వామి చైర్మన్‌ల ప్రమాణ స్వీకారాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు అక్కల వెంకట రామిరెడ్డి అన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెద కూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తారన్నారు. మన్నె సుల్తాన్ పాలెం నుండి వెంక టాయ పాలెం వరకు తారురోడ్డుకు శంకుస్థాపన, వెంకటాయ పాలెంలో సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవం, బెల్లంకొండ అంగన్వాడీ బిల్డింగ్ ప్రారంభోత్సవం, అనంతరం నందిరాజు పాలెం సొసైటీ చైర్మన్, కొల్లూరు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొంటారన్నారు.



క్యాన్సర్‌ను ముందే గుర్తిస్తే నివారణ సులువు

అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : అవగాహన ద్వారా క్యాన్సర్ వ్యాధిని నివారించడం, ఎదుర్కోవడం సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో నరసరావుపేటలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. 'క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, అందరూ చేయించుకోవాలని సూచించారు. ఫాస్ట్‌ఫుడ్, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, వాటికి దూరంగా ఉండాలని, సంప్రదాయ ఆహారం తీసుకుంటూ బిపి, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 50 ఏళ్లు దాటిన అందరూ ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి, ఎఫ్‌డీపీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ హనుమ కుమార్, డిఐఓ డాక్టర్ రాంబాబు, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ : మండలంలోని మాచాయపాలెంలో పలుచోట్ల అవగాహన కల్పించారు. ఎంఎల్‌హెచ్‌ఓ విజయశాంతి క్యాన్సర్‌పై వివరించారు. గుట్కా, పొగాకు, ఖైనీలు, మద్యపానం, అధిక బరువుతో పాటు జన్యుపరంగానూ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం వాణి, ఆశాలు కాంతమ్మ, కోటేశ్వరి పాల్గొన్నారు.

చదువుతోపాటూ నైపుణ్యాభివృద్ధి అవసరం

ప్రజాశక్తి-సత్తెనపల్లి : విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యాభివృద్ధి అవసర మనీ, పాఠశాల స్థాయి నుంచి అలవర్చుకోవాలని డిఇఓ ఎల్ చంద్రకళ అన్నారు. శుక్రవారం మండలంలోని దూళిపాళ్ల లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ కాంపిటీషన్ సందర్భంగా జరిగిన సభకు సమగ్ర శిక్ష జిసిడిఓ రేవతి అధ్యక్షత వహించారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వృత్తి విద్యా కోర్సులను పెంపొం దించుకోవాలన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్లు ఇంటర్, డిగ్రీ, ఎంటెక్ వరకు తోడ్పడతాయని చెప్పారు. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిపార్టుమెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్-సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వృత్తి విద్యాపోటీల్లో పల్నాడు జిల్లాకు సంబంధించి 11 ట్రేడ్స్ విభాగాల్లో 66 స్కూళ్ల నుంచి 240 ప్రాజెక్టులతో 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన ప్రాజెక్టులు త్వరలో రాష్ట్రస్థాయి రాష్ట్రస్కిల్ కాంపిటీషన్స్‌లో పాల్గొంటాయని చెప్పారు.



విధుల్లో అలసత్వాన్ని సహించం : మంత్రి మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం పట్టణంలో పర్యటన చేశారు. సమయపాలన పాటించని మెప్మా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండటంతో శానిటరీ ఇన్స్పెక్టర్ల తీరును తప్పుపట్టారు. అలాగే వి ఎస్ ఆర్ కళాశాల రోడ్డులోని ఫైకస్ పార్క్ నిర్మాణ పనులు మరుగున పడటంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పట్టణంలో పర్యటించిన మంత్రి మనోహర్ పలు ప్రాంతాలలో శానిటేషన్ పై దృష్టి సారించారు. వ్యర్థాలు రోడ్లపై గుట్టలుగా ఉండటం, మురుగునీటిపారుదల నిలిచిపోవడం, కాలువలలో వ్యర్థాలు మేట వేయడం వంటి పరిస్థితిని గమనించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు సరిగా పనిచేయటం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగా కొత్తపేటలోని మహిళా మండలి భవన్లోని మెప్మా కార్యాలయానికి ఉదయం 10 గంటలకే ఆయన చేరుకున్నారు. అప్పటికి కార్యాలయం తాళాలు వేసి ఉండటంతో ఆగ్రహించారు. అంతేకాకుండా కార్యాలయం వెలుపల కొంత ప్రాంతం చిరు వ్యాపారులతో ఆక్రమణకు గురి కావడం పట్ల ఆరా తీశారు. ఈలోగా ఒక్కొక్కరుగా కార్యాలయానికి చేరుకుంటున్న మెప్మా సిబ్బందిని నిలదీశారు. హాజరు పట్టీలను, కార్యాలయ రికార్డులను పరిశీ లించారు. ప్రజలకు ఉపయోగపడాలన్న దృక్పథంతో మహిళా మండలి భవనాన్ని ప్రభుత్వానికి వితరణ చేస్తే, ఆ భవనం పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోగపడకుంటే అర్థమేముంటుందని సిబ్బందిని ప్రశ్నించారు. పట్టణంలో ఉన్న పొదుపు సంఘాలు, వారికి ఇప్పటివరకు అందించిన బ్యాంకు లింకేజీ రుణాలు తదితర వివరాలపై సరైన సమాధానం రాకపోవడంతో మెప్మా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహించినా, సమయపాలన లేకున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బంది హాజరు తదితర అంశాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ను ఆదేశించారు.


ఫైకస్ పార్క్ పనులపై కమిషనర్ తో మాట్లాడుతున్న మంత్రి

అక్కడి నుంచి నేరుగా విఎస్ఆర్ కళాశాల రోడ్డులోని ఫైకస్ పార్క్ కు చేరుకున్నారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే దుకు పురపాలక సంఘ నిధులతో ప్రతిపాదించి, పనులు ప్రారంభించినప్పటికీ పూర్తి కాకపోవడం పట్ల కమిషనర్ను ప్రశ్నించారు. తక్షణమే పనులు ప్రారంభించి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట కమిషనర్ జె రామ అప్పల నాయుడు, ఎం ఈ శ్రీకాంత్, ఎంహెచ్ఓ ఏసుబాబు, డి ఈ శ్రీనివాసరావు, ఆర్వో రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎఎన్‌యులో రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలు శుక్రవారం జరిగాయి. ఈ పోటీలకు 22 జిల్లాల నుంచి 230 మంది విద్యార్థులు, 50 మంది పర్యవేక్షకులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి ఎస్‌సిఆర్‌టి డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ అభివృద్ధిలో భాగంగా ఆధునిక కాలంలో వస్తున్న ఆవిష్కరణలపై దృష్టిసారించాలని సూచించారు. తద్వారా ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సైన్స్ డ్రామా పోటీలలో మొదటి రెండు స్థానాలు సాధించిన వారు బెంగుళూరులో జరిగే సౌత్ ఇండియా సైన్స్ డ్రామా కాంపిటేషన్‌కు ఎంపికచేస్తామని నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఎన్.వి. నాగమణి పేర్కొన్నారు. పోటీలకు న్యాయ. నిర్ణేతలుగా పీఎయు థియేటర్ ఆర్ట్స్ ప్రొఫెసర్ ఆచార్య నాగభూషణ్ రావు వ్యవహరించారు. అనంతరం విజేతలను ప్రకటించారు. మొదటి స్థానంలో కృష్ణా, రెండవ స్థానంలో బాపట్ల, 3వ స్థానంలో నెల్లూరు, 4వ స్థానంలో కాకినాడ, 5వ స్థానంలో కడప జిల్లాలు నిలిచాయి. విజేతలకు ఎన్ సి ఈఆర్‌టీ డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి, ప్రొఫెసర్ ఎన్.వి.నాగమణి తదితరులు బహుమతులు అందజేశారు.



పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పత్తి కొనుగోలులో అధికారులు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. శుక్రవారం ప్రత్తిపాడు నియోజక వర్గ కేంద్రం లోనీ కోయవారిపాలెంలో శివ సాయి టి.ఎం.సి మిల్లు లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలోనే నాలుగు మిల్లుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. గతంతో పోల్చుకుంటే ఇప్పుడు క్వింటాకు 520 ప్రభుత్వం పెంచింది. అంటే గతంలో పత్తి క్వింటా 7521 ఉండగా నేడు 8,110 అందుకు గాను రైతుల తరుపున సీఎం చంద్రబాబు,కేంద్ర మంత్రి పెమ్మసానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు.సైతులు పత్తి తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పారని, అది అనుసరించాలన్నారు. తుపాను కారణంగా తేమ పెరిగే అవకాశం ఉంది. రైతు తెచ్చిన పత్తిలో ఆరు చోట్ల తేమ శాతం చూడాలి.రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద మార్కెట్ శాఖ కమిటీ సభ్యులు ఉంటారు. కొనుగోలు కేంద్రం వద్ద నిరంతరం పర్యవేక్షణ జరుగుతుంది. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేస్తాము అన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు మార్కెట్ యార్డు కార్యదర్శి వంశీ కష్ణ,సిసిఐ బయ్యర్ భరత్ రావుత్,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నార్ని బాబు,డైరెక్టర్లు టి.మస్తాన్,పి.శ్రీనివాసరావు, ఎ కృష్ణ మూర్తి,ఎస్.డి అహ్మద్,రాష్ట్ర బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంట రెడ్డి,ప్రత్తిపాడు తదితరులు పాల్గొన్నారు.

10న రైతు సంఘం డివిజన్ మహాసభ

ప్రజాశక్తి - కొల్లిపర

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తెనాలి డివిజన్ మహాసభ ఈనెల 10వ తేదీన తెనాలి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల ఎస్ డబ్ల్యు ఎఫ్ కార్యాలయంలో జరుగుతుందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివసాంబి రెడ్డి తెలిపారు శుక్రవారం కొలిపర మండలం వల్లభాపురం పేరంటాలమ్మ గుడి, మున్నంగి, అత్తోట, యాదవ పాలెం వద్ద జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఖరీఫ్ నుండి ఇప్పటివరకు ప్రకృతి వైపరీత్యం కారణంగా రైతులు నష్టపోయారని తెలిపారు 2024 జనవరి 19 దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో పసుపు కాలిపోయినప్పుడు రైతు సంఘం బాధిత రైతులకు అండగా


రైతులతో మాట్లాడుతున్న ములకాశివ సాంబిరెడ్డి

నిలబడి పరిహారం కొంతమేరకు ఇప్పించేందుకు కృషి చేశామని, రైతు సమస్యలు మహాసభలో చర్చిస్తామని తెలిపారు. సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో వంగ శివారెడ్డి అవుతూ సర్విరెడ్డి లంకిరెడ్డి సాంబిరెడ్డి దేశ బోయిన నాగపుణేశ్వరరావు కేసరి మాధవరెడ్డి అచ్యుత సురేష్ లంకిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

4వ రోజుకు ఎయిమ్స్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి : కార్మికుల సమస్యలను పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని సిఐటియు వివి జవహర్లాల్ నాయకులు అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, కార్మికులకు వెంటనే ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమం శు క్రవారం నాటికి నాలుగో రోజు చేరింది. నిరసన దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఎయిమ్స్ యాజ మాన్యం గతంలో పనిచేసిన కార్మికులకు ఎరియర్స్ వెంటనే చెల్లించాలని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ యాజమాన్యం అమలు చేయడం లేదని విమర్శించారు. 2019 సంవత్సరంలో చదువుకొని ఉపాధి కోసం ఉద్యోగాలు లేక సెక్యూరిటీ గార్డులుగా ఉద్యోగాలు చేసిన వారు ఏరియర్స్, బోనసులు కాంట్రాక్ట్ యాజ మాన్యం ఇవ్వలేదని దీనిపై సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాద్ లేబర్ కోర్టులో కేసు వేయడం జరిగిందని తెలిపారు.


మాట్లాడుతున్న సిఐటియు నాయకులు వివి జవహర్లాల్

ఏరియర్స్ చెల్లించమని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ యాజమాన్యం కార్మికులకు చెల్లించలేదని అన్నారు. వెంటనే ఈ సమస్య చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులను పనిలో నుండి తొలగించి, వారి స్థానంలో పెట్టుకునే కార్మికుల దగ్గర కాంట్రాక్టర్ లక్షల రూపాయలు లంచాలు తీసుకుంటున్నారని విమర్శించారు. కాంట్రాక్టర్ పై యాజమాన్యం కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జెవి రాఘవులు, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం బాలాజీ, యూనియన్ నాయకులు ఏ రవి, ఏ శ్రీనివాసరావు, కే సతీష్, ఎన్ శ్రీరామ్, జి వేణు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య ఎన్‌జి రంగాకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు


ఎన్.జి. రంగాకు నివాళి అర్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

స్వాతంత్ర సమరయోధునిగా సుదీర్ఘ పార్లమెంటేరియన్ గా, రాజనీతిజ్ఞునిగా అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఆచార్య నాయ కుడు గోగినేని రంగ నాయకులు (ఎన్జీరంగా) ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలతో పాటు దేశం గర్వించదగ్గ మహోన్నత నాయకు డని ప్రముఖ విద్యావేత్త ఆర్.వి.శివరామయ్య అన్నారు. ఆచార్య ఎన్జి రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 125వ జయంతి వేడుకలు, సాహిత్య పురస్కార ప్రదానం 2025 స్థానిక బృందా వన్ గార్డెన్స్, వెంకటేశ్వరస్వామి దేవస్థానం పద్మావతి కళ్యాణ వేదికపై ఘనంగా నిర్వహించారు. తొలుత ఆచార్య ఎన్జి రంగ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు అధ్యక్షత వహించగా 'ఆంధ్ర సాహిత్యంలో ఆచార్య ఎన్జి రంగా' అనే అంశంపై డాక్టర్ బీరం సుందరరావు ప్రసంగించారు. అనంతరం ఎన్జి రంగా సాహిత్య పురస్కారం 2025 ప్రథమ బహుమతి రూ.10 వేలు నగదు పురస్కారం 'కరిగిపోని కలలు' రచయిత్రి సి.యమునకు, ద్వితీయ బహుమతి రూ.5వేలు జీవి తాన్ని ప్రేమించు' రచయిత్రి పెబ్బలి హైమావతికి అందజేశారు. డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, డాక్టర్ నాగభైరవ ఆదినారా యణ, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బి.సత్యనారాయణ పాల్గొన్నారు.


ఎంపికైన వడ్డేశ్వరం జడ్పి హైస్కూలు విద్యార్థులు

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఉమ్మడి గుంటూరు జిల్లాల అండర్ 14 బాల బాలికల వాలీబాల్ పోటీలు ఇటీవల పెదకాకాని మండలం, వెనిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో పోటీలు కం సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీలలో ఏం టీ ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. చదరాశి పల్లి నవీన, బాపనపల్లి లేఖన చంద్ర, ఎస్.కె రహీమ ఎంపికయ్యారని ఆయన అన్నారు. త్వరలో నెల్లూరు జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడాకారులకు, జిల్లా పరిషత్ హై స్కూల్ కు స్పోర్ట్స్ కిట్స్, రెజ్లింగ్ మ్యాట్స్, స్కిప్పింగ్స్, కోకో ఐటమ్స్, 50 వేల విలువచేసే క్రీడా వస్తువులను గ్రామ మాజీ సర్పంచ్ షేక్ చిన్న రంగా షరీఫ్ స్కూలుకు బహుకరించారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు మెల్లంపూడి రవి, నూతక్కి రవి లను మాజీ సర్పంచ్ చిన్న రంగ షరీఫ్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను గ్రామ పెద్దలు కాట్రగడ్డ మధుసూదనరావు, ఈపూరి బాబు, స్కూల్ చైర్మన్ ఎస్.కె బషీరా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

పులివెందుల మెడికల్ కాలేజీపై కక్షను ఆపండి

ప్రజాశక్తి-గుంటూరు

పులివెందుల మెడికల్ కాలేజీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను వెంటనే విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వమే పులివెందుల మెడికల్ కళాశాలను నిర్వహించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కో- కన్వీనర్ వి. లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ 2024 - 25 విద్యా సంవత్సరంలో పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయిస్తూ 2024 ఆగస్టు 16న లెటర్ ఆఫ్ పర్మిషన్ ఇస్తే కూటమి ప్రభుత్వం ఆ 50 మెడికల్ సీట్లను రద్దు చేయటం తగదన్నారు. వీటితోపాటు 2025 -26 సంవత్సరానికి మరో 150 మెడికల్ సీట్లను కోల్పోయారని తెలిపారు. గత ప్రభుత్వం పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు రెండు అడిషనల్ డిఎంఈ పోస్టులు, 12 ప్రొఫెసర్ పోస్టులు, 25 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు, 42 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు గతంలోనే మంజూరు చేసి నియమకాలు చేపట్టగా నేటి కూటమి ప్రభుత్వం 2025 డిసెంబర్‌లో వారిని వేరే ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. అక్టోబర్ 11న పులి వెందుల ప్రభుత్వ బోధన ఆసుపత్రిలోని ఆధునాతన వైద్య పరిక రాలను గుంటూరు, కర్నూలు, విజయవాడ ఆసుపత్రులకు తరలించటం దుర్మార్గం అన్నారు. వెనుకబడిన కడప జిల్లా వాసు లకు వైద్య విద్య, వైద్యం అందించటానికి ప్రభుత్వమే పులి వెందుల మెడికల్ కళాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - తెనాలి : పట్టణానికి చెందిన రెయిన్బో ట్రస్ట్, డాక్టర్ లతాస్ డయాబెటిక్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రకాశం రోడ్డులోని లతాస్ డయాబెటిక్ కేర్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించే శిబిరంలో గుంటూరు ఒమేగా హాస్పిటల్స్ బందం మహిళలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తు న్నదని తెలిపారు. ఫైన్ నీడిల్ ఆపరేషన్ టెక్నాలజీ ద్వారా మహిళలలో రొమ్ము క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తారని, థైరాయిడ్, షుగర్ సంబంధిత పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వారు వైద్య సేవలను ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION), AT: GUNTUR
O.S. NO. 296 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff

AND

1). Srinivasa Mahila Podupu Sangham, Rep. by it's President Chiluvuri Kirthi, D/o. Mohana Rao & Secretary Koritipati Pratyusha,W/o. Vijayachandra, R/o. Door No.2-13-1, 5/1 Lane, Brodipet, Guntur-522002.
2) Chiluvuri Kirthi, D/o. Mohana Rao R/o. Door No.2-13-1, 5/1 Lane, Brodipet, Guntur-522002.
3). Koritipati Pratyusha, W/o. Vijayachandra, Occ: Secretary of Group, R/o. Door No.4-8-21, 8/4, Lane, Brodipet, Guntur, Guntur District -522002.
4). Murikipudi Kristuvaani W/o. Satyanandam, R/o. Door No. 9-66-22, 6/5 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
5). Shaik Asha bi, W/o. Meeravali, R/o. Door No.4-23-36, 5/4 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
6). Pokuri Madhavi Lata, W/o. Prasada Rao, R/o. Door No.4-23-36, 4/4 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
7). Koretipadu Mahita, D/o. Siva, R/o. Door No.9-44-49, 5/12 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
8). Kamalakanti Sivamma W/o. Babu Rao, R/o. Door No.4-8-217, 4/7 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
9). Kambhampati Rutamma, W/o. Siva, R/o. Door No.9-66-49, 4/6 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
10). Shaik Saida Bee, W/o. Shaik Saida Vali, R/o. Door No.4-23-35, 5/3 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
11). Tappeti Mastanamma, W/o. Jansan R/o. Door No.9-66-12, 5/6 Lane, Brodipet, Guntur, Guntur District -522002.

..... Defendants

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు **ది.20.11.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిని కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.20.11.2025
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడిపేట బ్రాంచి, గుంటూరు వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్,
ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.



నరసరావుపేటలో భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమా తరం' గీతం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నరసరావు పేటలో ఘనంగా సంబరాలు జరిగాయి. పల్నాడు రోడ్డు లోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమం లో కలెక్టర్ కత్తిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని మాట్లాడుతూ జనగణమన జాతీయగీతం కాగా వందేమాతరం ప్రార్థనా గేయ మన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారీ జాతీయ జెండాను ప్రదర్శించారు. డీఆర్.ఓ మురళి, ఆర్డీఓ కె.మధు లత, కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కె.విజయ్‌కుమార్, సెక్రటరీ, కరస్పాం డెంట్ సుబ్బరాయ గుప్తా అధ్యాపకులు, అధ్యాపకే తర సిబ్బంది పాల్గొన్నారు.

మాచర్ల : మాచర్ల అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాన్ని ఆలపిం చారు. ఎస్సై అనంతకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ముప్పాళ్ల : మండల కేంద్రంలోని మండల పరి షత్ కార్యాలయం వద్ద వందేమాతర జాతీయ స్మరణసభను నిర్వహించారు. ఎంపిడివో పి.రత్నం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెంటచింతల : మండల కేంద్రమైన రెంట చింతలలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సింహాద్రి మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత మానవ హారంగా ఏర్పడి వందేమాతర గీతాన్ని ఆలపిం చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎంపీ డీవో సిహెచ్ శ్రీనివాసరావు, రెంటచింతల తహశీ ల్దార్ మేరీ కనకం ఎంఈఓ శివ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ సింహాద్రి మోహన్, విద్యావేత్త నారాయణపురం శ్రీని వాసులు, మండల బిజెపి అధ్యక్షులు నాగిరెడ్డి పాల్గొన్నారు.

యడ్లపాడు : మండలంలోని సెయింట్ ఆన్స్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో వందేమాతర గేయాన్ని ఆలపించారు. ప్రిన్సిపాల్ ప్రీతిసిస్టర్ కాలేజీ అధ్యాప కులు సయ్యద్ సైదు, షేక్ అబ్దుల్ జబ్బర్ సునీల్ సార్ సాగర్ సార్ ఆమని మేడం శాంత సిస్టర్ పాల్గొన్నారు.

సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణంలోని శ్రీ వైష్ణవి ప్రగతి కళాశాలలో పట్టణ సిఐ నాగమల్లేశ్వరావు, డైరెక్టర్ డి.శివ బ్రహ్మ రెడ్డి కళాశాల విద్యార్థులు వందేమా తరం గీతాలాపన చేసి జాతీయ జెండా ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆప్ పోలీస్ నరహరి నాగ మల్లేశ్వరరావు పట్టణ ఎస్ఐ శ్రీనివాసరావు, శ్రీ వైష్ణవి కళాశాల డైరెక్టర్ ఎం సుబ్బరాజు, డేగల శ్రీనివాస రావు, శ్రీనివాసాచారి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

దుగ్గిరాల : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వందే మాతరం గేయాన్ని ఆలపించారు. కార్య క్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ ఎంపీ డీవో ఏ శ్రీనివాసరావు వి.చంద్రమోహన్ జవహర్లాల్ నెహ్రూ ఏపిఎంజి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నేను **మాణెం వీరాంజనేయులు** గారి కుమారుడు **భూషయ్య,** డోర్ నెం.4-32, ఆత్మకూరు, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా. నేను దఖలు **నెం. 6348/2001 తేది: 23-11-2001,** యస్.ఆర్.ఒ మంగళగిరి ద్వారా గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచా యితీ యేరియాలో చేరిన, ఆత్మకూరు గ్రామంలోని సర్వే నెం.356/2ఎ లో య0.50 సెంట్లు భూమిని దఖలు పొందియున్నాను. సదరు ఆస్థికి లింకు దస్తావేజు విక్రయ **ద.నెం.385/1983,** యస్.ఆర్.ఒ. మంగళగిరి అయివున్నది. **తేది: 06-11-2025** న **ఉదయం 11 గంటలకు** జిరాక్సు నిమిత్తం మా ఇంటినుండి ఆత్మకూరు సెంటర్‌లో గల జిరాక్స్ షాపుకి వెళ్లి చూసుకొనగా ఒరిజినల్ లింకు విక్రయ **ద.నెం.385/1983** పోయినదని గమనించి ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో నాకు గాని, మంగళగిరి రూరల్ పోలీసు వారికి గాని అందజేయవలెను. తగు పారితోషికము ఇవ్వబడును.

మంగళగిరి ఇట్లు
తేది: 08-11-2025 **మాణెం భూషయ్య**
సెల్ నెం.**7989569671**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ వెంకట మారుతి కాటన్ ట్రేడర్స్, రిజిస్టర్డ్ ఆఫీస్: డి.నెం. 8-12-88, 7/3 లేన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఏపి. **1ఏ) శ్రీ గండికోట మధు సుధాకర్ రావు,** తండ్రి: చిన్న మాల్యాద్రి (ప్రొప్రయిటర్), డి.నెం. 8-12-88, 7/3 లేన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఏపి. **సహ ఋణగ్రహీత/హామీదారు: 2. శ్రీమతి గండికోట లక్ష్మీ నరసమ్మ,** భర్త: చిన్న మాల్యాద్రి, డి.నెం. 8-12-88, 7/3 లేన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఏపి. **3. శ్రీ గండికోట గోపి,** తండ్రి: చిన్న మాల్యాద్రి, డి.నెం. 8-12-88, 7/3 లేన్, నెహ్రూ నగర్, గుంటూరు, ఏపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ వెంకట మారుతి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 06.08.2016** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 02-01-2017**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
1. ఏపి, గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, సంగడిగుంట ఏరియా, టి.ఎస్.నెం.525, డి.నెం.18-36-19 (పాత), డి.నెం.67-14-483 (కొత్త), 100.00 చ.గ.ల విస్తీర్ణంలో గల ఆస్తి శ్రీమతి గండికోట లక్ష్మి నరసమ్మ, భర్త: చిన్న మాల్యాద్రి గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 218/2008, తేది: 11-01-2008) భూమికి హద్దులు: **తూర్పు:** అరంబి గారి ఆస్తి, **పడమర:** 15 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** మంత్రి వీరయ్య గారి ఆస్తి, **దక్షిణం:** అరిశెట్టి గణేశ్వరరావు & ఇతరుల కాంపౌండ్ గోడ.

తేది: 31.10.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street,
Daba Gardens, Visakhapatnam – 530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/54/2018 **12.08.2025**
Union Bank Of India (e-Andhra Bank), Kannavari Thota Branch, Guntur.
Versus
M/s. Arya Traders, Chilakaluripet rep by its Managing Partner Beelamkonda Ravindra Babu and another.

To,
(CDR-1) M/s. Arya Traders, Chilakaluripet rep by its Managing Partner Beelamkonda Ravindra Babu, S/o Panakalu, D.No.3-387/2, 9th Lane, Pandaripuram, Chilakaluripet, Guntur.
(CDR-2) Sri Ganga Ravi Kumar, S/o Kumaraiah, 8-35, Ganapavaram Main Road, Chilakaluripet, Guntur.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/622/2016** an amount of **Rs. 34,41,344/-** (Rupees Thirty Four Lakhs Forty One Thousand Three Hundred and Forty Four Only) along with pendentellite and future interest **@ 12.50%** p.a. compounded with quarterly rests w.e.f. **09.06.2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for recovering the certificate amount due.
5. Attention in invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 12th August 2025)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street,
Daba Gardens, Visakhapatnam – 530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/345/2018 **03.07.2025**
Andhra Bank, Main Branch, **Guntur. Rep.by its Asst. General Manager**
Versus
Sri Ganga Ravi Kumar and another.

To,
(CD-1) Sri Ganga Ravi Kumar, S/o. Kumaraiah, 8-35, Ganapavaram Main Road, Chilakaluripeta, Guntur.
(CD-2) Sri Ganga Sudha Rani, W/o. Ravi Kumar, 8-35 Ganapavaram Main Road, Chilakaluripeta, Guntur.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in **OA/198/2017** an amount of **Rs. 49,06,020/-** (Rupees Forty Nine Lakhs Six Thousand and Twenty Only) along with pendentellite and future interest **@ 13%** p.a compounded with quarterly rests from the date of application i.e. **18.02.2016** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for recovering the certificate amount due.
5. Attention in invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 3rd July 2025)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street,
Daba Gardens, Visakhapatnam – 530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/478/2023 **14.07.2025**
Union Bank of India (e-Corporation Bank), Lakshmipuram Branch, Guntur District.
Versus
Mr. Alapati Ravi Kumar & another

To,
(CD-1) Mr. Alapati Ravi Kumar, S/o Sri. Nageswara Rao, D.No. 2-1-64, Near Ramalayam, Stambhalagaruvu, Guntur, Guntur District-522005.
(CD-2) Mrs. Alapati Lakshmi Samyuktha, W/o Sri. Ravi Kumar, D.No. 2-1-64, Near Ramalayam, Stambhalagaruvu, Guntur, Guntur District-522005.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/142/2021** an amount of **Rs. 1,47,68,905.80 Ps** (Rupees one crore forty seven lakhs sixty eight thousand nine hundred five and eighty paisa only) minus **Rs. 1,18,59,645/- (as per PS recorded on 07.02.2023)** along with pendentellite and future interest **@ 11.60%** p.a compounded with monthly rests from the date of application i.e. **06.02.2021** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for recovering the certificate amount due.
5. Attention in invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 14th July 2025)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

పాలపర్రు హైస్కూల్లో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలో పాలపర్రు గ్రామంలోని శ్రీ నారసింహ ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రథమ బహుమతి పాలపర్రు హై స్కూల్ టీంకు, ద్వితీయ బహుమతి గోగులమూడి హైస్కూల్ టీంకు, తఅతీయ బహుమతి కొప్పర్రు హైస్కూల్ టీంకు రావడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ 2 పోపూరి జాకబ్, ప్రధాన ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జంపని రామారావు, దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రఘురాం పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్‌లో పెదరావూరు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తెనాలి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీలలో పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి.సరళ మాట్లాడుతూ వెల్లడించిన వివరాల ప్రకారం ఈనెల 3 నుంచి 5 వరకు తెనాలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన గుంటూరు జిల్లా టీంలో పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులు వినయ్ కుమార్, సామ్రాజ్యంను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అంగలకుదురు విద్యార్థులు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన క్రీడలలో రూరల్ గ్రామం అంగలకుదురు వి ఎస్ ఆర్ అండ్ జె డి ఎం హైస్కూల్ ప్రతిభ కనబరిచారు. గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు త్వరలో వినుకొండ లయోలా హైస్కూల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానో పాధ్యాయులు ఎం.అనురాధ, వ్యాయామోపాధ్యాయులు వేమూరి శరత్ బాబు పులివర్తి రవిబాబు, సిబ్బంది అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందించే త్రీ వీలర్ మోటార్ సైకిళ్లు ఉచితంగా పొందేందుకు ఈనెల 25 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం శుక్రవారం వెల్లడించారు. మండలంలో ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన దివ్యాంగులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి రెగ్యులర్ డిగ్రీ, ఆపై ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు, పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో జీవించేవారు 18 నుంచి 45 ఏళ్లలోపు వారు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు.

వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

వృద్ధులు, వితంతువులు, దైవ సేవకులకు స్థానిక అయితా నగర్ గడ్డం థామస్ ప్రాంగణంలో ఫీడ్ మై పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కూరగాయలు, దుప్పట్లు, మందులు పంపిణీ చేశారు. సంస్థ అధినేత బిషప్ సాదు థామస్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో సమాజంలో అట్టడుగు వర్గాలకు చేయూతనిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో తేజ తామస్ దంపతులు, ఐ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయకుమార్, గడ్డం జాన్ బాబు, కోళ్ల పూడి రాజు, జాషువా, రావూరి విక్టర్ పాల్, ఆర్ ఈ ఐ ఫీడ్ మై పీపుల్ మినిస్ట్రీస్ సంస్థల సిబ్బంది, అధిక సంఖ్యలో దైవ సేవకులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణానికి చెందిన పలువురికి బడ్డీకొట్లులు, టిఫిన్, తోపుడు బళ్లు, ట్రైసైకిల్, ప్లాట్ ఫామ్ రిక్షాలను అందజేశారు. తమకు ఇంతటి సాయం చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, 2వ వార్డు అధ్యక్షులు కట్టా దుర్గాప్రసాద్, 24వ వార్డు అధ్యక్షులు గంజి చంద్రశేఖర్, 7వ వార్డు అధ్యక్షురాలు మైనాల లావణ్య, కారంపూడి చిరంజీవి, ఆకునూరి ఉమామహేశ్వరరావు, వెలుగోటు అన్నపూర్ణమ్మ, ఆకురాతి జయలక్ష్మి, దామర్ల చంద్రం, గుంటి నాగరాజు, మండు రాంబాబు, దామర్ల రాంబాబు, పాలది ఏసుదాసు, మునగపాటి వెంకటేశ్వరావు,జంజనం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్వాకం.. డ్రెయినేజీలో విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు దళిత వాడలో ఆర్‌సిఎం చర్చి సమీపంలో డ్రెయినేజి కాలువలో విద్యుత్ స్తంభం వేసిన వైనం విచిత్రంగా ఉంది. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా దర్శనమిస్తోంది. రోడ్డుకి ఇరువైపులా ఏదో ఒక వైపు విద్యుత్ స్తంభాన్ని వేయడం గతంలో మనం చూసాం. కానీ ప్రాతూరులో డ్రైనేజీ కాలువలో విద్యుత్ స్తంభాన్ని వేయడమే కాక, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టే టప్పుడు ఆ విద్యుత్ స్తంభాన్ని పక్కకు వేసి సరి చేయకుండా మున్సిపల్ అధికారులు స్తంభం ఉన్నచోటనే ఉంచి, సీసీ రోడ్డును వేసేశారు. ఆ రోడ్డు వైపు నుండి ఆటోలు కానీ, ఇంటి పరిసరాలకు అవసరమైన మెటీరియల్ ట్రాక్టర్ తో వెళ్లాలన్న కూడా ఇబ్బందులు పడే పరిస్థితి. అధికారుల నిర్లక్ష్యం వల్లనే విద్యుత్ స్తంభాన్ని కదిలించ కుండా ఆపై రోడ్డు వేసేసారు. మరలా ఆ ప్రాంత ప్రజలకు ఏమైనా వాహనాలతో వస్తువులు కానీ మెటీరియల్ కానీ తీసుకు పెళ్లేప్పుడు రోడ్డుకి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభం తగిలి , ప్రజలకు ప్రమాదాలు జరిగే



పాతూరులో రోడ్డుకి మధ్యలో విద్యుత్ స్తంభంతో సీసీ రోడ్డు నిర్మాణం

అవకాశం ఉంది. తక్షణమే విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాన్ని రోడ్డుకి ఒక వైపుకు మార్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మునగ పంట వేస్తే ప్రభుత్వం ప్రోత్సాహం



రైతులకు మునగ విత్తనాలు అందజేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - పెదనందిపాడు

మునగ పంట సాగు, ప్రోత్సాహం కొరకు ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రాయితీ ఇస్తుందని ఎంఎన్‌ఆర్జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రజిని తెలిపారు. గురువారం వరగాని గ్రామంలో రైతులకు మునగ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ పెరటి మొక్క నుండి వాణిజ్య పంట వరకు మునగ సాగు పెరిగిందన్నారు. మునగ కాయలకే కాకుండా, ఆకులకు కూడా విపరీతంగా గిరాకీ ఉందని తెలిపారు. వీటి నిర్వహణకు రెండు సంవత్సరముల పాటు ప్రభుత్వం లక్ష రూపాయలకు పైగా సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్బీ యాంకర్ పర్సన్ కె.చారు శ్రీ, ఎంపీఈవో శ్రావణి, రైతు సోదరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - తాడేపల్లి

పేదలకు తక్కువ ఖర్చులో వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ మాదల సాంబశివరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని నులకపేట, బిపిసి బంక్ ఎదురుగా నూతనంగా శ్రీ వెంకటేశ్వర ఫ్యామిలీ కేర్, మెడికల్ & సర్జికల్ క్లినిక్‌ను ఫాదర్ పి.ఎం.దాసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాదల సాంబశివరావు మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతోనే పేద ప్రజలు అధికంగా నివసిస్తున్న ఈ ప్రాంతాన్ని తాను ఎంచుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాదర్ పి.పాపయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి భూరుగ



క్లినిక్‌ను ప్రారంభిస్తున్న దాసయ్య

వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ కె.నిర్మల, బాలస్వామి, జి ఇన్నయ్య, కె.రమేష్, ఎ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో క్యాన్సర్ అవేర్‌నెస్ డే

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో శుక్రవారం నేషనల్ క్యానర్ అవేర్‌నెస్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ చైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం తగ్గించి మొక్కలు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి, డైరెక్టర్ జోసెఫ్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, రీజినల్ ఇన్‌చార్జి అమీనా బేగం, స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ఘనంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజాశక్తి - చేబ్రోలు

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు, వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు లో ఘనంగా నిర్వహించినట్లు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ గుంటూరు జిల్లా సెక్రటరీ, ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఉపాధ్యాయులు నాగేశ్వరావు ఎం,వెంకటేశ్వ్రరావు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

మార్మోగిన వందేమాతర గీతం

మండల వ్యాప్తంగా శుక్రవారం అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మరియు పంచాయతీలు సచివాలయాల్లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు ఘనంగా జాతీయ గేయాన్ని ఆలపించారు. వందేమాత నినాదాన్ని అందరూ పాటించి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు.

స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయాలి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగి పురం గ్రామంలో గల కోనేటి చెరువు ద్వారా ఫిల్టర్ బెడ్ నుంచి ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన తాగునీటిని తాగునీటిని సరఫరా చేయాలని ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం పంచాయితీ అధికారులకు సూచించారు. శుక్రవారం కోనేరు చెరువు ఫిల్టర్ బెడ్స్ ను పరిశీలించిన ఆయన అధికారులకు తగిన సూచనలు తెలియజేశారు. ఈవో పి ఆర్ డి వెంకటేశ్వర్ రావు, పంచాయతీ సిబ్బంది, ఎంపీడీవో వెంట ఉన్నారు.



చలమయ్య కాలేజీలో వందేమాతం గీతాలాపన

చలమయ్య కాలేజీలో వందేమాతరం గీతాలాపన

ప్రజాశక్తిౖగుంటూరు

స్థానిక సంగడిగుంటలోని చలమయ్య డిగ్రీ కాలేజిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలైన సందర్భంగా మోడీ పిలుపుమేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్స్ ఎ.శ్రీధర్, వై.చంద్రశేఖర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

339వ రోజుకు చేరిన సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 339 రోజులకు చేరుకున్నాయి. దీక్షల్లో మహిళలు షేక్ ఇమాంబి, శివకుమారి, ఏనుగుల రమాదేవి, తుపాకుల దుర్గాభవాని, ఈదులమూడి శరమ్మా కూర్చున్నారు. దీక్షలను యూనియన్ కార్యకర్తలు కె.స్టీవెన్, షేక్ సుభాని, బి.అంకయ్య, సిహెచ్. పిచ్చయ్య, వైసాంబశివరావు, ఎం.గురవయ్య ప్రారంభించారు.కార్యక్రమం లో వివెంకటేశ్వరావు, బి.దానయ్య, సుబ్బారావు, దుర్గారావు, మాణిక్యారావు మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ వేడుక


ప్రజాశక్తి - మంగళగిరి

నిర్మల ఫార్మసీ కళాశాల మంగళగిరి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. పర్యావరణ పరిరక్షణ, వ్యసన విముక్తి, బాలల భద్రత, ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్, కమ్యూనిటీ హెల్త్ &వెల్‌నెస్ వంటి సామాజిక అంశాలపై ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు,. ప్రధాన అతిథి ప్రొఫెసర్ వి. దివ్యతేజోమూర్తి, కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపకులు యు. స్పందన, డీన్ ఆఫ్ అకడమిక్స్ కె. సౌజన్య, హరే కఅష్ణ రాయ్, హెడ్, ఫార్మాస్యూటిక్స్ విభాగం షేక్ ఫైజాన్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య ఎన్‌జి రంగా జయంతి

ప్రజాశక్తి - పొన్నూరు

రైతుబంధు ఉత్తమ పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి వేడుకలు పొన్నూరులో శుక్రవారం ఘనంగా జరిగాయి. రంగా సమాధి వద్ద పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఎన్జీరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. రంగాజీ ఎంపీగా ఉన్న సమయంలో నెహ్రూ సహకార వ్యవసాయంపెడదామంటే దాన్ని వ్యతి రేకించి. రైతులకు అండగా నిలుస్తామని స్వతంత్ర పార్టీ స్థాపించి అనేక రాష్ట్రాల్లో గెలిచి ప్రభు త్వాలను స్థాపించి రైతు పక్షాన నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రామినేని కిషోర్ బాబు, రంగా ట్రస్ట్. ఉత్సవ కమిటీ సభ్యులు వెలగా సుబ్బారావు. డాక్టర్ సజ్జ హేమలత, బొద్దులూరి రంగారావు, గోగినేని వెంకయ్యచౌదరి, నన్నపనేని ప్రభాకర రావు, గోగినేని రజనీ కుమార్,నన్నపనేని. మధుకర్, ఆకుల జానకీ బాబు,గోగినేని తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిషనర్

అవయవదానంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

అవయవ దానం ద్వారా పునర్జన్మ పొందినట్లేనని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహదానాలపై వివరణాత్మకంగా ప్రచురించిన కరపత్రాలను శుక్రవారం కమిషనర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల కళ్లు, అవయవ దానాలు చేయటం ద్వారా అనేక మంది అవసరార్థులకు పునర్జన్మ అందించవచ్చన్నారు. మరణానంతర దేహదానం వైద్యవృత్తిలో విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంధ, మూఢ విశ్వాసాలు మనిషిని ఆలోచన రహితులుగా చేస్తాయని, శాస్త్రీయ ఆలోచనల ద్వారా విలువలతో కూడిన నాగరిక సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. రక్తదానం, నేత్ర, అవయవ, దేహదానాలపై ప్రజా ఆలోచన వేదిక ఉద్యమంగా పని చేస్తుందన్నారు. రేట్ పెయిర్స్ అసోసియేషన్ నాయకులు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులు మరణానంతరం కూడా జీవించాలనుకునే వారు తమను 898522 9261, 9393912663 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో శివకృష్ణ, గండికోట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ అండ్ జేసీలో వందేమాతరం గీతాలాపన

ప్రజాశక్తి - గుంటూరు

భారతీయులలో దేశభక్తి, ఐక్యత, త్యాగ భావనలను కలిగించిన మహెూన్నత గేయం 'వందే మాతరం' అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని అన్నారు. శుక్రవారం వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు వందేమాతరం గీతాలాపన చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కళష్ణప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేకువజామున వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ఏకకాలంలో పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీ చేశారు. జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ఆదేశాలతో కాజ, తాడికొండ అడ్డరోడ్డు, పేరేచర్ల, నారాకోడూరు, నందివెలుగు, పాత గుంటూరు, చుట్టు గుంట సెంటర్‌లలో వాహనాలను నిలుపుదల చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ట్రావెల్ బస్సులు, భారీ మధ్యతరహా సరకు రవాణా వాహనాలు ఇతర వాహనాల సామర్థ్యం, వాహన ధ్రువపత్రాల చెల్లుబాటు, అనుమతులు, డ్రైవర్ల లైసెన్సులు, పాటించవలసిన సురక్షిత నియమాలు, డ్రైవర్ల మద్యం సేవన స్థితి వంటి పలు అంశాలను పోలీసులు రవాణా శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలను నడిపే 8 మందిని గుర్తించారు. అలాగే హెల్మెట్ లేకుండా, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ లేదా అతివేగంతో వాహనాలు నడిపిన 16 మందిని పట్టుకున్నారు. రవాణా శాఖ అధికారులు వాహనాల సామర్థ్యం, ధ్రువపత్రాల చెల్లుబాటు, డ్రైవింగ్ లైసెన్సులు, అధిక సరకు బరువు, సీటు బెల్ట్ వినియోగం, ఇతర భద్రత ప్రమాణాల ఉల్లంఘన పరంగా 78 వాహనాలపై కేసులు నమోదు చేసి, రూ.7, 79,720 జరిమానా విధించారు. భద్రతా ప్రమాణాలు పాటించని రెండు ప్రైవేట్ బస్సులు డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒక అంబులెన్స్‌ను సీజ్ చేశారు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పోలీస్ మరియు రవాణా శాఖ అధికారులు తెలిపారు.



తనిఖీలు చేస్తున్న పోలీసులు

చలపతి కాలేజీలో మోగా ఉద్యోగామేళా

ప్రజాశక్తి - గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో శుక్రవారం మెగా ఉద్యోగమేళా నిర్వహించారు. 41 కంపెనీలు పాల్గొన్నాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చలపతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.వి. ఆంజనేయులు మాట్లాడుతూ యువత తమ ప్రతిభ ద్వారా మంచి ఉద్యోగాలు సాధించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగమేళా చేపట్టటం అభినందనీయం అన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డి.దుర్గాబాయి మాట్లాడుతూ ఇటువంటి మెగా జాబ్‌మేళాలు తాడికొండ నియోజకవర్గంలో మొత్తం మూడు సార్లు నిర్వహించామని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఎ.నాగేశ్వరరావు మాట్లాడుతూ యువత ఈ ఉద్యోగ మేళాలను వినియోగించుకోవాలని కోరారు. ఉద్యోగ మేళాలో మొత్తం 1293 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి అధికారి వై.రాకేష్‌కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డి.తిరుపతినాయుడు, బి.మధురిమ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న వై.వి ఆంజనేయులు, జిల్లా అధికారులు

పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో జరిగిన పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు సిఈ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. 2/4 రెండవ సెమిస్టర్ 3/4 ఒకటి రెండవ సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలను, ఏంపీ ఈ డి రెండవ సెమిస్టర్ ఫలితాలను, ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ మొదటి , మూడవ సెమిస్టర్, బయో కెమిస్ట్రీ నాలుగో సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఎంపీఈడి రెండవ సెమిస్టర్ ఫలితాల రీవాల్యుయేషన్ కొరకు ఈనెల 17వ తేదీలోపు ఒక్కొక్క పేపర్ కు రూ.1860లు చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రేషన్ మాఫియా వెనుక వైసిపి హస్తం : గళ్ళా మాధవి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో వైసిపి నేతలే రేషన్ మాఫియాలో కీలక భూమిక పోషిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆరోపించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గళ్ళా మాధవి మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక వైసిపి నాయకుల ప్రత్యక్ష పాత్ర ఉందన్నారు. పేదల హక్కుగా భావించే రేషన్ బియ్యాన్ని సైతం అక్రమంగా తరలించి, దాని ద్వారా వస్తున్న అక్రమ సంపాదనను రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు వైసీపీ నాయకులు నీచమైన ప్రణాళికలు రచిస్తున్నారని తెలిపారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే, పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయన్నారు. వైసిపి నాయకులను, వారికి సహకరించిన ప్రతి అధికారిపైనా చట్టపరంగా ఉక్కుపాదం మోపి, దోచుకున్న ప్రజాధనాన్ని పూర్తిగా రికవరీ చేసి, జైలుకు పంపుతామని హెచ్చరించారు.. పేదలకు అందాల్సిన ప్రతి పైసా, ప్రతి బియ్యపు గింజ వారి చెంతకే చేరుతుందన్నారు.



బాలోత్సవాన్ని ప్రారంభిస్తున్న మండలి బుద్దప్రసాద్



విద్యార్థుల సాంస్కృతిక రూపాలు











ఘనంగా ప్రారంభమైన బాలోత్సవం

ప్రజాశక్తి - పెదకాకాని

గుంటూరు జిల్లాలోని పెదకాకాని మండల పరిసర గ్రామమైన నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం ప్రపంచ తెలుగు బాలల పండుగ బాలోత్సవ్ 2025 వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 1500 మందికి పైగా పోటీదారులతో ప్రారంభమైన బాలోత్సవ్ 20 అంశాలు 61 విభాగాలలో మూడు రోజులపాటు 32 వేదికలపై వేడుకగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలను అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ కె.మదుమూర్తి, ఎ.పి.ఎన్.ఆర్.టి. అధ్యక్షుడు డాక్టర్ కె.రవి కుమార్ వేమూరి, ఈనాడు సంపాదకులు ఎమ్. నాగేశ్వర రావు, వివిఐటి ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ విశిష్ట అతిధులుగా హాజరై వేడుకలను ప్రారంభి ంచారు. వివిఐటి ఛాన్సలర్ నాసిరెడ్డి విద్యాసాగర్, మండలి బుద్ధప్రసాద్, అతిధులు గంట మ్రోగించి పోటీలను మొదలు పెట్టారు. ఈసందర్భంగా మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ బాలోత్సవ్ ద్వారా చిన్నారులలో సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం చేస్తున్న వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ కృషిని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మదుమూర్తి మాట్లాడుతూ చదువుతోపాటు ఉన్నత శిఖరాలు చేర్చుటానికి కళలు దోహదపడతాయన్నారు. ఎ.పి.ఎన్.ఆర్.బి.అధ్యక్షుడు డాక్టర్ కె.రవి కుమార్ వేమూరి మాట్లాడారు. వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ చిన్నారులు ఆనందంగా ఉంటే అందరం ఆనందంగా ఉంటారని చేసే పని సంతోషంగా చేస్తే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. మూడు రోజులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొనాలని సూచించారు. ఈనాడు సంపాదకులు ఎమ్. నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలోత్సవం అంటే చిన్నారులకు వేడుకని గెలుపు ఓటములకన్నా ఎక్కువ అని కొయాడారు.

కార్తీక వనసమారాధన

ప్రజాశక్తి - యడ్లపాడు

కార్తీక వనసమారాధన కార్యక్రమంలో భాగంగా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చారిత్రక ప్రాశస్త్యం కలిగిన పర్యాటక కేంద్రమైన కొండవీడును సందర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఘాట్‌రోడ్డు, కొండపై ఉన్న పురాతన కట్టడాలను చూపించి వాటి చారిత్రక అంశాలను వివరించారు.

విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని పరివర్తన చెవిటి, మూగ మానసిక వికలాంగుల ఆశ్రమంలో పట్టణానికి చెందిన లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్ భవనం నాగిరెడ్డి తల్లి భవనం సామ్రాజ్యం 10వ వర్ధంతి సందర్భంగా చిన్నారులకు అన్నదానం చేశారు. నాగిరెడ్డి కుటుంబ సభ్యులు సీతామాలక్ష్మి, అమర్నాథ్ రెడ్డి, కృష్ణవెన్నెల, పాఠశాల ఉపాధ్యాయుడు యం.వినోద్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఆర్థిక భరోసా సభ్యత్వ బీమా

ప్రజాశక్తి - వెల్దుర్తి

టీడీపీ కార్యకర్తల కష్టకాలంలో ఆర్థిక భరోసాను ప్రమాద బీమారూపంలో అధిష్టానం అందిస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలో రూ.100 సభ్యత్వం తీసుకుని వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుంబా లకు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రూ. 5 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కె.దుర్గారావు, టీడీపీ యువనాయకులు టి.వీరాంజినేయులు, హనిమిరెడ్డి పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా, సత్యసాయి సేవసమితి, సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీ సత్య సాయి సామాజిక సేవా ఆరోగ్య కేంద్రంలో ఈనెల 9 ఆది వారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, శ్రీ సత్యసాయి విద్యావిహార్ ప్రిన్సిపల్ వై.రమాదేవి తెలిపారు. అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు

నేడు మండలంలో ఎ.ముప్పాళ్ళ, ఈపూరు, కొచ్చర్ల, ఊడి జర్ల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు ఏఈ ఎస్.గాంధీ బాబు తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం అర్ధరాత్రి రెండు నుంచి ఉదయం 9 గంటల వరకు అనం తరం మధ్యాహ్నం మూడు గంటల తర్వాత విద్యుత్ సర ఫరా ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

టీచ్ టూర్ శిక్షణ కార్యక్రమం

క్రోసూరు ప్రజాశక్తి

క్రోసూరు మండలంలోని క్రోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల మండల స్థాయి టీచ్ టూర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నామని ఎంఈఓ కృష్ణ తెలిపారు. కార్యక్రమానికి కో డైరెక్టర్‌గా మండల విద్యాశాఖ అధికారి గణేష్ వ్యవహరించారు. ట్రైనింగ్ ప్రారంభ ఉపన్యాసంలో ఎంఈఓ కష్ణ టీచ్ టూర్ ప్రాముఖ్యతను గురించి వివరించారు. క్లాస్‌రూమ్‌లో ఉపాధ్యాయుల, విద్యార్థుల ప్రవర్తన ఎలా ఉండాలనేది శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. టీచ్ టూర్ శిక్షణ కార్యక్రమం క్రోసూరు, అచ్చంపేట మండలాల నుండి 30 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

రైతు జన బాంధవుడు ఆచార్య ఎన్‌జి రంగా



ఎన్.జి. రంగాకు నివాళి అర్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ప్రజాశక్తి-గుంటూరు

స్వాతంత్ర సమరయోధునిగా సుదీర్ఘ పార్లమెంటేరియన్ గా, రాజనీతిజ్ఞునిగా అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఆచార్య నాయకుడు గోగినేని రంగ నాయకులు (ఎన్జీరంగా) ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలతో పాటు దేశం గర్వించదగ్గ మహోన్నత నాయకుడని ప్రముఖ విద్యావేత్త ఆర్.వి.శివరామయ్య అన్నారు. ఆచార్య ఎన్‌జి రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 125వ జయంతి వేడుకలు, సాహిత్య పురస్కార ప్రదానం 2025 స్థానిక బృందా వన్ గార్డెన్స్, వెంకటేశ్వరస్వామి దేవస్థానం పద్మావతి కల్యాణ వేదికపై ఘనంగా నిర్వహించారు. తొలుత ఆచార్య ఎన్‌జి రంగ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు అధ్యక్షత వహించగా 'ఆంధ్ర సాహిత్యంలో ఆచార్య ఎన్‌జి రంగా' అనే అంశంపై డాక్టర్ బీరం సుందరరావు ప్రసంగించారు. అనంతరం ఎన్‌జి రంగా సాహిత్య పురస్కారం 2025 ప్రథమ బహుమతి రూ.10 వేలు నగదు పురస్కారం 'కరిగిపోని కలలు' రచయిత్రి సి.యమునకు, ద్వితీయ బహుమతి రూ.5వేలు జీవితాన్ని ప్రేమించు' రచయిత్రి పెబ్బలి హైమావతికి అందజేశారు. డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పంట అధిక దిగుబడులకు కృషి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి పంటలలో అధిక దిగుబడులు సాధించి రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గించేం దుకు కృషి చేస్తున్నామనీ ఆచార్య ఎన్జీ రంగా బాపట్ల వ్యవ సాయ కళాశాల విద్యార్థినీలు వై.కీర్తి అక్షయ, ఎన్.మంజరీ శ్రీసాయి, ఆర్.జీవని నాయక్, ఐ.కావ్యశ్రీ, వై.కీర్తి ప్రియ తెలిపారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో గ్రామీణ అవగాహన, కృషి అనుభవ పథకంలో భాగంగా రైతులకు అజోస్పైరిల్లమ్ బ్యాక్టీరియాను తయారు చేసుకునే విధానాన్ని రైతులకు తయారు చేసి చూపించారు. ఈ బ్యాక్టీరియాను పశువుల ఎరువు ద్వారా తయారు చేసుకుని పంట దుక్కులలో వాడుకోవచ్చన్నారు. అజోస్పైరిల్లమ్ గాలిలో నత్రజనిని గ్రహించి భూమిలో స్థిరీకరించే బ్యాక్టీరియా అనీ ఇది సేంద్రియ కర్బనం తక్కువగా ఉన్న నేలలో సమర్థ వంతంగా పని చేస్తుందన్నారు. పశువుల ఎరువుతో జీవన ఎరువుగా తయారు చేసుకోవాల న్నారు. దీని వలన పంట భూములలో భూసారం పెరిగి పంట అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. గ్రామ రైతులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో సన్మాన గ్రహీతలు

కలాం స్ఫూర్తితోనే అభివృద్ధి
చైర్ పర్సన్ మదార్ సాహెబ్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మెన్, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి అందించిన స్ఫూర్తి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ అన్నారు. స్థానిక బిఎస్సార్ కళ్యాణ మండపంలో జరిగిన అబ్దుల్ కలాం సేవా సమితి సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన విశ్రాంత డిప్యూటీ డిఇఓ రామకృష్ణారావు మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలు, అత్యాధునిక రక్షణ పరికరాలు తయారు చేయడంలో కలాం వేసిన ముందడుగు ద్వారానే ఈరోజు భారతదేశం అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తున్నదని తెలియజేశారు. గురజాల మున్సిపల్ చైర్‌పర్సన్ బడే జానీ మాట్లాడుతూ కులం, మతం మనుషుల మధ్య అడ్డుగోడలు మాత్రమేనని వాటిని ఛస్త్రదిస్తూ విశ్వ మానవ సౌఖ్యానికి బాటలు పరిచిన వారు అబ్దుల్ కలాం అని తెలియజేశారు. పట్టణ సీఐ తురక వెంకట రమణ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీగా నిర్వర్తించినప్పుడే అబ్దుల్ కలాం ఆదర్శ భావాలని మనం ఆచరించినట్లు అవుతుందని తెలియజేశారు. సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ పాషావలి మాట్లాడారు. అనంతరం విశిష్ట సేవలు అందిసున్న వైద్యులు శివనాగి రెడ్డి, కెపి చారి, దశరథ్, లక్ష్మీ ప్రసన్న, న్యాయవాది కేలం శ్రీనివాస రావు, ఎం.వి.ఐ శేషి రెడ్డి, నాగుర్ వలి, వెంకట్రామయ్య, విగ్రహదాత గోలి శ్రీనివాసరావు, పవర్ గ్రిడ్ డీజీఎం దివా కర్, ఉపాధ్యాయులు అన్వర్, ఈశ్వరయ్య, ఆయేషా బేగం, భాస్కర బాబు, సీనియర్ పాత్రికేయులు ఎంఎస్ నాగేశ్వర రావు, పావులూరి సతీష్‌బాబు, ఓరుగంటి చెన్న కేశవ రావు వికలాంగుల సంఘం షేక్ హుస్సేన్, రామ్మూర్తి, సైదా మాస్టర్‌ను సన్మానించి సేవా పురస్కారాలు అందించారు.



పెట్రోలు బంకును ప్రారంభిస్తున్న
ఎలావు శ్రీకష్ణదేవరాయలు, మర్రి రాజశేఖర్

స్వర్ణముఖి పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని బోయపాలెం గ్రామం హైవే రోడ్డుపై నూతనంగా నిర్మితమైన స్వర్ణముఖి పెట్రోల్ బంక్ ప్రారంభోత్స వం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజాకార్యక్రమంలో నరస రావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు, శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం పెట్రోల్ బంక్ పంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వాలిటీ, క్వాంటిటీ విషయంలో రాజీ పడకుండా కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని యజమానులను సూచించారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పెట్రోల్ బంక్ యజమానులు భారతీరాజా, శివనాగమోహన్‌రావు, వెంకటాచలం, గంగాధర్ రావు, రావూరి నాగేశ్వరరావులను ప్రజాప్రతినిధులు శుభా కాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ళ సుబ్బారావు, గోల్కొండ హోటల్స్ అధినేత ఎన్.రామిరెడ్డి, ఎస్.వెంకటసుబ్బయ్య, జి.సాంబశివరావు, పమిడి శ్రీనివాస్, ఎం.శ్రీను, ఏ. శ్రీను, ఎం.కృష్ణమూర్తి, ఎన్.శివరామకృష్ణ, ఏ.భూషయ్య పాల్గొన్నారు.

బోధనోపకరణాలపై శిక్షణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఉపాధ్యాయులకు టీచింగ్లో బోధనాపకరణాలపై శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోర్స్ డైరెక్టర్ మండల విద్యాశాఖ అధికారి-2 సత్యనారాయణ, తాళ్లూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రెండు రోజులు పాటు ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందన్నారు.

అధిక దిగుబడులకు కృషి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి పంటలలో అధిక దిగుబడులు సాధించి రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గించేం దుకు కృషి చేస్తున్నామనీ ఆచార్య ఎన్జీ రంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు వై.కీర్తి అక్షయ, ఎన్.మంజరీ శ్రీసాయి, ఆర్.జీవని నాయక్, ఐ.కావ్యశ్రీ, వై.కీర్తి ప్రియ తెలిపారు. మండలంలోని చాగంటివారి పాలెం గ్రామంలో గ్రామీణ అవగాహన, కృషి అనుభవ పథకంలో భాగంగా రైతులకు అజోస్పైరిల్లమ్ బ్యాక్టీరియాను తయారు చేసుకునే విధానాన్ని రైతులకు తయారు చేసి చూపించారు. ఈ బ్యాక్టీరియాను పశువుల ఎరువు ద్వారా తయారు చేసుకుని పంటదుక్కులలో వాడుకో వచ్చున్నారు. అజోస్పైరిల్లమ్ గాలిలో నత్రజనిని గ్రహించి భూమిలో స్థిరీకరించే బ్యాక్టీరియా అనీ ఇది సేంద్రియ కర్బనం తక్కువగా ఉన్న నేలలో సమర్థ వంతంగా పని చేస్తుందన్నారు. పశువుల ఎరువుతో జీవన ఎరువుగా తయారు చేసుకోవాలన్నారు. దీని వలన పంట భూములలో భూసా రం పెరిగి పంట అధిక దిగుబడులు సాధించ వచ్చున్నారు. గ్రామ రైతులు పాల్గొన్నారు.

వందేమాతరం గీతాలాపన

ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం దేశభక్తి ఉత్సావాల కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమానికి మండల తహశీల్దార్ వెంకటేశ్వర నాయక్, ఎంపిడిఓ గంట. శ్రీనివాస్ రెడ్డి, ఎంఇఓ రవికుమార్ ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, "వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాదు, అది భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిన మంత్రం అన్నారు. 'వందేమాతరం' అంటే 'ఓ తల్లీ! నీకు నమస్కారాలు' అనే అర్థం కలిగి ఉంటుంది" అని వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మర్రి అనిల్‌కుమార్, సిస్టర్ బినోమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

10 నుండి 'ఏబిఎన్‌ఐఐ పోటీ-2025'

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఈ నెల10 నుండి 15 వరకు 'అఖిల భారత ఎన్‌సిసి ఐడియా అండ్ ఇన్నోవేషన్ పోటీ - 2025' (ఏబిఎన్‌ఐఐ)ను ఆంధ్ర ఇఎంఇ కంపెనీ ఎన్‌సిసి నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ఎన్‌సిసి గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ కాకినాడ హెడ్‌క్వార్టర్ ఎన్‌సిసి డైరెక్టరేట్ (ఆంధ్రప్రదేశ్-తెలంగాణ) సికింద్రాబాద్ ఆధ్వర్యం లో జరుగుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుండి దాదాపు 340 మంది ఎన్‌సిసి క్యాడెట్లు ఈ ప్రతిష్మాత్మక పోటీ లో పాల్గొంటారు. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచన, సాంకేతిక, వ్యవస్థాపక నైపుణ్యాల అభివృద్ధి ద్వారా 'ఆత్మ నిర్భర్ భారత్' స్ఫూర్తిని ప్రోత్సహించడం, 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి తోడ్పడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దే శ్యం. కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డైరెక్టర్ జనరల్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ జనరల్ వీరేంద్ర వాట్స్ వైఎస్ఎం, ఎస్ఎం, విఎస్ఎం వంటి ప్రముఖులు హాజరు కానున్నారు. మీడియా సంస్థలు ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం అందించాలని ఎన్‌సిసి అధికారులు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధర్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ జి.సింహాచలం, ఇన్‌ఛార్జి రెక్టార్ ఆర్.శివరామ్ ప్రసాద్, యూనివర్సిటీ ఎన్‌సిసి ఆఫీసర్, ఎఎన్‌ఒ కెప్టెన్ డాక్టర్ వి.బాలాజీ, ఎన్‌సిసి అధికారులు విజ్ఞప్తి చేశారు.

బాధితులకు అండగా సీఎం సహాయనిధి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారా యణ అన్నారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది.సత్తెనపల్లి నియోజకవర్గంలోని 23మంది లబ్ధిదారులకు రూ.16,97,608ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు జనసేన పార్టీ నాయకులు తవిటి భావన్నారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలోని అచ్చయ్య పాలెం సమీపంలో శుక్రవారం విషాదం చోటుచేసుకుంది. పుట్ట ఏడుకొండలు అనే వ్యక్తి ప్రయాణిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి తిరగబడడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పొలం పనుల నిమిత్తం వెళ్లి వస్తున్న సమయంలో కాల్వకట్టపై ఈ ఘటన చోటు చేసు కుంది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. బంధు వుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నిరంతర విద్యుత్ సరఫరాపై సమీక్ష

ప్రజాశక్తి - రాజుపాలెం

విద్యుత్ సరఫరా జరుగుతున్న పనులపై నిరంతర నిఘా పెట్టాలని విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ డాక్టర్ ప్రత్తిపాటి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాజుపాలెం మండలంలోని గణపవరం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సిబ్బంది, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో విజయ్‌కుమార్ మాట్లాడుతూ 24గంటలు విద్యుత్ సరఫరా జరిగే నూతనపనులపై సమీక్ష నిర్వహించిన ట్లు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య, డిప్యూటీ ఈఈ లక్ష్మానాయక్, ఏఈ భాస్కర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.